**కుప్ప కూలిన మిర్చి ధరలు**
కోల్డ్ స్టోరేజీల్లో కొండల్లా పెరిగిపోతున్న ...నిల్వలు.
అయోమయంలో.... మిర్చి రైతన్నలు
3

# నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక

**మిర్యాలగూడలో త్వరలో నాలుగు ఫ్లైఓవర్స్ నిర్మాణం.. ఎంఎల్‌ఏ-బత్తుల లక్ష్మారెడ్డి**

మిగతా4వ పేజీలో..


సూర్యాపేట | గురువారం | 27-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 123 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నిక


- **మూజువాణి ఓటుతో రెండోసారి బాధ్యతలు**
- **అభినందించిన ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్**

న్యూఢిల్లీ,జూన్26( నిజం చెపుతాం న్యూస్ )

లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఓంబిర్లా గెలుపొందారు. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఓం బిర్లా గెలుపొందారు. మూజువాణీ ఓటుతో ఓంబిర్లా విజయం సాధించినట్లు ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ఉదయం సభ ప్రారంభం కాగానే ఎన్డీయే కూటమి తరపున లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా పేరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు, ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరపున కె.సురేశ్ పేరును శివసేన (యుబిటి) ఎంపీ అరవింద్ సావంత్ తీర్మానం చేశారు. దీన్ని పలువురు విపక్ష ఎంపీలు బలపర్చారు. అనంతరం స్పీకర్ పదవికి ఎన్నిక చేపట్టారు. మూజువాణీ ఓటుతో చేపట్టిన ఈ ఎన్నిక పక్రియలో ఓం బిర్లా విజేతగా నిలిచారు. స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. అనంతరం ఓంబిర్లాను మోదీ, రాహుల్, కిరణ్ రిజుజు సాదరంగా సభాపతి స్థానం వద్దకు తీసుకెళ్లి స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. స్పీకర్ పదవికి ఈసారి ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు ప్రతిపక్షాలతో జరిపిన చర్చలు ఫలించలేదు. డిప్యూటీ స్పీకర్ పదవిని ఇవ్వాలన్న షరతుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో స్పీకర్ స్థానానికి విపక్ష ఇండియా కూటమి అభ్యర్థిని నిలిపింది. ఇండియా కూటమి తరపున సీనియర్ ఎంపీ కొడికున్నిల్ సురేశ్ బరిలో నిలిచారు. దీంతో గత 50 ఏండ్లలో



తొలిసారిగా, స్వతంత్ర భారత చరిత్రలో మూడోసారి లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. ఈ క్రమంలో 18వ లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు. బుధవారం లోక్‌సభలో జరిగిన ఎన్నిక పక్రియలో ఇండియా కూటమి అభ్యర్థిపై మూజువాణి ఓటుతో విజయం సాధించారు. ఓం బిర్లా కోటా-బుండి లోక్‌సభ స్థానం నుంచి మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని మోదీ 2.0 ప్రభుత్వంలో లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈసారి కూడా ఎన్‌డిఎ ఆయనను లోక్‌సభ స్పీకర్ అభ్యర్థిగా ప్రకటించింది. ఇతర పార్టీలు కూడా బయటి నుండి ఓం బిర్లాకు మద్దతు పలికారు. దీంతో ఓం బిర్లా రెండవసారి లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఓం బిర్లా వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన రాజస్థాన్‌కు చెందిన బలరాం జాఖర్‌తో సమానంగా నిలిచి చరిత్ర సృష్టించారు. ఇప్పటి వరకు లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండుసార్లు ఎన్నికై తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఏకైక లోక్‌సభ స్పీకర్‌గా బలరాం జాఖర్ నిలిచారు. తెలుగు వారైన నీలం సంజీవరెడ్డి, జిఎంసి బాలయోగి వంటి అనుభవజ్ఞులైన నాయకులు, సంగ్మా కూడా రెండుసార్లు లోక్‌సభ స్పీకర్ అయినప్పటికీ 5 సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయారు. బలరామ్ జాఖర్ 1980 నుండి 1985 వరకు తిరిగి 1985 నుండి 1989 వరకు తన రెండు పర్యాయల పదవీకాలాన్ని పూర్తి చేశారు.



# కేంద్రమంత్రి గడ్కరీతో సిఎం రేవంత్ భేటీ

- **మంత్రులతో కలసి పలు అంశాలపై చర్చ**
- **రోడ్ ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్**
- **ఆర్ఆర్ఆర్ సహా అనేక ప్రాజెక్టులను క్లియర్ చేయాలని వినతి**

న్యూఢిల్లీ,జూన్26(( నిజం చెపుతాం న్యూస్ )

రీజనల్ రింగ్ రోడ్డు సహా తెలంగాణలో రోడ్డు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని సెం రేవంత్ రెడ్డి కేందరమంత్రి నితన్ గడ్కరిని కోరారు. అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరగా క్లీయర్ చేయాలని కోరారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బుధవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన అంశాలను మీడియాకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ క్రమంలో ఆర్ఆర్ఆర్ పై తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. తెలంగాణకు కావాల్సిన రోడ్ల నెట్‌వర్క్‌కు కావాల్సిన అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ పైన సుదీర్ఘంగా నితిన్ గడ్కరీతో చర్చించామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టే అంశంపై చర్చించామన్నారు. విజయవాడ రోడ్డును ఆరు లైన్లుగా మారుస్తామని ప్రకటించారు. హైదరాబాద్ కల్వకుర్తి రోడ్డుపై చర్చించామన్నారు. వారం రోజుల్లో అన్ని శాఖలతో కలిపి మరో సమావేశం పెడతామని తెలిపారు. అన్ని శాఖల నుంచి ఒకేసారి క్లియరెన్స్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ÷ఖజనల్ రింగ్ రోడ్డుపై లోతుగా చర్చించామని.. వారు దానికి అంగీకరించారని వివరించారు. విజయవాడ - హైదరాబాద్ రోడ్డుకు టెండర్లను పిలిచేందుకు అంగీకరించారని చెప్పారు. హైదరాబాద్ - కల్వకుర్తి రోడ్లు, ఇతర రోడ్లపై చర్చ జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని సహాయక సదుపాయాలు కలిపిస్తామని నితిన్ గడ్కారీకి చెప్పామని అన్నారు. వారం రోజుల్లో హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తున్న నితిన్ గడ్కారీకి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో పలు విషయాలపై చర్చించామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రోడ్లు, భూ సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించలేదని మండిపడ్డారు. హైదరాబాద్, అమరావతి రెండు రాజధానుల మధ్య ఆరు లైన్ల రోడ్డు నిర్మిస్తున్నామని ... రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు.

# జిహెచ్ఎంసిలో కంటోన్మెంట్ విలీనం

**కేంద్రానికి తెలియచేసిన సిఎస్ శాంతికుమారి**

హైదరాబాద్,జూన్26(( నిజం చెపుతాం న్యూస్ )




సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) లో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారు. కంటోన్మెంట్ బోర్డుల పరిధిలోని ప్రాంతాలను మున్సిపాలిటీల్లో విలీనం చేసే అంశంపై కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి ఎ.గిరిధర్ న్యూఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారులతో మంగళవారం వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న సీఎస్ శాంతికుమారి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బ్రిటిష్ పాలన నుంచి దేశంలో కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులను రద్దు చేయాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర మంత్రి గిరిధర్ఈ సందర్భంగా తెలిపారు. అందువల్ల విలీన పక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్రాలను కోరారు. ఇందుకు స్పందించిన సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ.. కేంద్ర ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమ్మతి తెలిపిందని వివరించారు. కంటోన్మెంట్ పరిధి నుంచి సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలు(సివిల్ ఏరియా) తొలగింపు విధివిధానాల ఖరారుకు కేంద్రం ఏర్పాటుచేసిన కమిటీ రాష్ట్ర ప్రభుత్వంతో ఇంకా చర్చించలేదని తెలిపారు. విలీన పక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసి పని చేస్తున్నదని చెప్పారు. మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, మున్సిపల్, కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

# ప్రధాని మోడీతో టిడిపి ఎంపిల భేటీ

న్యూఢిల్లీ,జూన్26((( నిజం చెపుతాం న్యూస్ )

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బుధవారం దిల్లీలో తెదేపా ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోదీ వారిని అప్యాయంగా పలకరించి మాట్లాడారు. రాబోయే అయిదేళ్లూ రాష్ట్రంలో, కేంద్రంలో తెదేపా, భాజపా కలిసి పని చేస్తాయని చెప్పారు. నా మిత్రుడు చంద్రబాబు నేతృత్వంలో కలిసి పని చేస్తామని ప్రధాని అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, బైరెడ్డి శబరి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ప్రధానిని కలిసిన వారిలో ఉన్నారు.



# రాహుల్‌గాంధీపై గురుతర బాధ్యత

- **విపక్షనేతగా సమర్థత చాటుకోవాలి**
- **ప్రజల సమస్యలపై చర్చకు పట్టుబట్టాలి**
- **ప్రభుత్వం అప్రమత్తంగా ఉండేలా కన్నేయాలి**

న్యూఢిల్లీ,జూన్26( (నిజం చెపుతాం న్యూస్ )




చాలాకాలం తరవాత పార్లమెంటులో అధికార, విపక్షం గట్టిగా ఉన్నాయి. దాదాపుగా ఇరు పక్షాల బలాబలాలు ఇంచుమించు సమానంగా ఉన్నాయనే చెప్పాలి. ఈ క్రమంలో విపక్షాలు బలంగా ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది. లోక్‌సభలో చర్చలకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడమే గాకుండా, బాధ్యతాయుంగా సమాధానం ఇవ్వగలగాలి. ఈ క్రమంలో లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నియమితులయ్యారు. ఆయనపై ఇప్పుడు గురుతర బాధ్యత ఉంది. ప్రభుత్వం సక్రమ మార్గంలో నడిచేలా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సమర్థంగా పనిచేయాలి. ప్రభుత్వం చేసే తప్పుడు పనులను ఎత్తి చూపాలి. దశాబ్ద కాలం తర్వాత మళ్లీ లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కింది. మోదీని దీటుగా ఎదుర్కొనే సమర్థనేత రాహుల్ ఒక్కడేననే అభిప్రాయంతో ఈ నెల 9న జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశం కూడా విపక్ష నేత విషయంలో ఏకగ్రీవంగా తీర్మానించింది. కాంగ్రెస్ అగ్రనేతల ఒత్తిడితో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండేందుకు రాహుల్ తన ఆమోదాన్ని ప్రకటించారు. ఆ వెంటనే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ(సీపీపీ) చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రొటెం స్పీకర్ భర్తృహరికి రాహుల్‌ను తమ పార్టీ తరపున ప్రధాన ప్రతిపక్ష నేతగా పేర్కొంటూ లేఖ రాశారు. గడిచిన పదేళ్లుగా లోక్‌సభలో విపక్ష నేత హోదా ఖాళీగా ఉంది. ఏదైనా పార్టీ లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష హోదాను పొందాలంటే.. మొత్తం సీట్లలో 10 శాతం స్థానాల్లో గెలిచి ఉండాలి. ప్రస్తుతం లోక్‌సభలో 543 సీట్లున్నాయి.

## అక్రిడేషన్ ఉంటేనే అనుమతిస్తామన్న తహాశీల్దార్

విలేకరుల పై కేసులు పెడతామంటూ బెదిరింపులు

తీవ్రంగా ఖండించిన మాదిగ జర్నలిస్టుల ఫోరం

మోతె జూన్ 26 ( నిజం చెపుతాం )

ప్రశ్నిస్తే విలేకరుల పై కేసులు పెడుతున్న మోతె తహాశీల్దార్ బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం .లో గతం లో జరిగిన అవినీతి అక్రమాల పై గడిసిన రెండు రోజుల క్రితం టైమ్స్ ఆఫ్ వార్త దిన పత్రిక లో వచ్చిన కథనం పై స్థానిక టైమ్స్ ఆఫ్ వార్త పై విలేఖరి తహసీల్దార్ నీ వివరణ అడగటానికి తహాశీల్దార్ కార్యాలయం కు వెళ్ళగా కంప్యూటర్ ఆపరేటర్ వేణు తహసీల్దార్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం ఇవ్వడం తో ధరణి లో జరుగుతున్న అక్రమాలను వెలికి తీయడానికి ధరణి ఆపరేటర్ ను ఫోటో తీయడం జరిగిందని సిబ్బందిలో ఒకరు తహసీల్దార్ కు ఫోన్ లో సమాచారం ఇవ్వగా తహసీల్దార్ యస్ ఐ కి పిర్యాదు చేసిన పిదప హుట హుట్యాట్ న యస్ ఐయాదవేందర్ రెడ్డి తహాశీల్దార్ కార్యాలయలనికి చేరుకున్నారు వారితో పాటు ఇద్దరు ఆర్ ఐ లు సీనియర్ అసిస్టెంట్ , జూనియర్ అసిస్టెంట్లు , కంప్యూటర్ ఆపరేటర్ , ఆపీసు సిబ్బంది కలిసి విలేకరి లక్ష్మణ్ ను సుమారు ఒక గంట ముప్పై నిమిషాల పాటు తహాశీల్దార్ కార్యాలయంలో కూర్చోబెట్టి ప్రశ్నించగా అవమాన కరంగా మాట్లాడి మీకు సమాధానం చెప్పడానికి నాకు సమయం లేదని. దాబాయిస్తూ అక్రిడేషన్ కార్డులు ఉన్న విలేకరులు మాత్రమే తహసీల్దార్ కార్యాలయం లోకి రావాలని హుకుం జ్యారి చేస్తున్నాదని లక్ష్మణ్ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ మండల అధ్యక్షులు కు జరిగిన అవమానం తో పలువురు విలేకరులు ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తహసీల్దార్ ఛాంబర్ లో ఇద్దరు అర్ ఐ లు సినియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ లు రికార్డు అసిస్టంట్ లు కంప్యూటర్ ఆపరేటర్ లు విలేకరి పై తప్పుడు ఆరోపణలు చేస్తూ యస్ ఐ యాదవేందర్ రెడ్డి ముందు అవమాన కారంగా మాట్లాడుతూ మానో భావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించి తిరిగి విలేకరి పైన తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది యస్ ఐ కి పిర్యాదు చేయడం.జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమం లో మాదిగ జర్నలిస్టుల పొరం నాయకులు ఏర్పుల సాయి కృష్ణ , గట్టి గుండ్ల రాము , పి యస్ రాము , గురిజాల వెంకన్న , పల్లెల లక్ష్మణ్ , కొండ ఉదయ్ , దారమల్ల ఎలీషా , తదితరులు పాల్గొన్నారు

## చిలుకూరులో నూతన గ్రంథాలయం భవనం ప్రారంభోత్సవం

కోదాడ,జూన్26(నిజం చెపుతాం)

చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో బాపూజీ గ్రంథాలయం నూతనంగా 42 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పురాతన భవనం తీసివేసి ప్రజలందరి సహకారంతో నూతన భవనం నిర్మించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతోమంది విద్యార్థులు గ్రంథాలయంలో దొరికే పుస్తకాల ద్వారా గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించారన్నారు. రామాపురం క్రాస్ రోడ్ లో ఉన్న పోరస్ కంపెనీ యాజమాన్యం అనిల్ బాబు, ప్రసాద్ రెడ్డి వారు గ్రంథాలయం నిర్మాణానికి 25 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చి వారి యొక్క సేవ దృక్పథాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ పెద్దలు నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్య కిట్లు అందజేత..



పోడూరు జూన్ 26,నిజం న్యూస్ ప్రతినిధి.జిన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం ప్రభుత్వం పంపిణీ చేసిన విద్యా సామాగ్రి కిట్లను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు , ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ లక్ష్మి, హాజరై విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు తదితర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ నేటి విద్యార్థులకు ప్రభుత్వం, దాతలు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదవాలన్నారు. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఎంపీపీ సుమంగళి సాగర్ మాట్లాడుతూ హై స్కూల్, కళాశాల విద్య పూర్తయ్యే వరకు విద్యార్థులు చదువు పైనే దృష్టి సాధించాలనీ, ఉన్నత చదువులు, మంచి ఉద్యోగాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, డిసిసిబి మాజీ డైరెక్టర్ దేవళ్ళ ప్రసాద్, మండల పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పాలవలస తులసీరావు ,యలకల శ్రీనివాస్, రెడ్డి ఆనంద్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుక్కల సత్యనారాయణ, హై స్కూల్ హెచ్ఎం సిహెచ్ శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి.ఎమ్మెల్యే పితాని...



పోడూరు జూన్ 26,నిజం న్యూస్ ప్రతినిధి.తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల అనుసంధానం చేస్తూ కోడేరు-పి గన్నవరం నేషనల్ హైవే కనెక్టవిటిచేసేందుకు భవనాల శాఖ అధికారులు అంచనాలు సిద్ధం చేయాలని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాల క్యాంపు కార్యాలయంలో బుధవారం రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రా కదలిరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి లంక ప్రజల చిరకాల స్వప్నం గోదావరి బ్రిడ్జి నిర్మాణానికి చిత్తశుద్ధితో ఉన్నామని అధికారం రాగానే నిధులు మంజూరు చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. లంక ప్రజల ఎన్నికల హామీని అమలు చేసేందుకు చంద్రబాబు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గతంలో 50 కోట్ల రూపాయలతో పుచ్చలంక అయోధ్య లంక బ్రిడ్జిక శంకుస్థాపన చేయడం జరిగిందని మళ్లీ పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ అంచనాలను రూపొందించాలని ఆదేశించారు. అలాగే నియోజవర్గంలో ఉన్న పెనుగొండ పోడూరు ఆచంట పెనుమంట్ర మండలాల్లో ఉన్న ఆర్ అండ్ బి రహదారులు వర్షాకాలం రాకుండానే మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే ఎన్.బి.ఆర్, స్టేట్ హైవే నిధులతో రోడ్ల నిర్మాణానికి అంచనాలు వేయాలని కోరారు. దశలవారీగా అన్ని రహదారులను నిర్మాణం చేపట్టేందుకు నిధులు సమకూరుస్తామని నిర్మాణం పనులు టెండర్ ప్రక్రియ శరవేగంగా పూర్తి చేసి పనులు చేసేందుకు ఇంజనీరింగ్ వ్యవస్థ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ ఈ ఎస్ లోకేశ్వరరావు, డి ఈ ఎన్ సాంబశివరావు, ఆర్ అండ్ బి ఏ ఈ యశ్వంత్ టి ఆర్ వి, ప్రసాద్, కనకరాజు,తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం హబ్, రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు సిద్ధం-మంత్రి దుర్గేష్



రాజమహేంద్రవరం రూరల్: జూన్ 26 (నిజం చెపుతాం న్యూస్ కడియం).... రాష్ట్ర, దేశం నుండే కాక ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకర్షించే అద్భుతమైన నర్సరీల అందాలు కడియం ప్రాంతంలో మెండుగా ఉన్నాయని, వాటికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే వ్యాపార పరంగా మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మొట్ట మొదటిగా కడియపులంక నర్సరీలోబుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నర్సరీల నుండి దేశ విదేశాలకు కనువిందైన మొక్కలను ఎగుమతి చేస్తున్నారని, సమగ్ర కార్యాచరణ రూపొందించి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని అన్నారు. నర్సరీ రైతులకు కావలసిన సాంకేతిక విజ్ఞాన పరంగా హార్టికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని దానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ ప్రాంత రైతులు స్వదేశ విజ్ఞానాన్ని ఉపయోగించుకుని అనేక కొత్త రకాల వంగడాలను ఉత్పత్తి చేయడం చాలా ఆనందదాయకమని వారికి మరింత సహకారంగా ప్రభుత్వం హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా ఏర్పాటు చేసేందుకు గోదావరి అందాలు, రాజమహేంద్రవరం హేవలాక్ బ్రిడ్జి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. పిచ్చుక లంక ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఓబరాయ్ సంస్థతో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, హెరిటేజ్ టూరిజం, రివర్ టూరిజం వంటి వాటితో సంయుక్తంగా ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. అయితే గత ప్రభుత్వం వీటికి కేటాయించిన నిధులను పక్కదో పట్టించిందని, ఈ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయించుకొని ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

## అవినీతికి పాల్పడ్డ వినుకొండ రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి



వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులుకు ప్రజా సంఘాల ఫిర్యాదు

వినుకొండ జూన్ 26 (నిజం చెపుతాం) రీ సర్వేలో వినుకొండ రెవిన్యూ అధికారులు ఒకరి భూములు మరొకరికి ఎక్కించడమే కాకుండా కోర్టు వివాదాల్లో ఉన్న భూములు సైతం ఆన్లైన్ చేసిన వినుకొండ రెవెన్యూ అధికారులపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు స్థానిక వినుకొండ ఎమ్మెల్యే ఆంజనేయులుకు బుధవారం ఫిర్యాదు చేశారు. వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో రీసర్వే సందర్భంలో రెవిన్యూ యంత్రాంగం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి భూమ ఉన్న రైతులకు అన్యాయం చేసినారని బ్రాహ్మన పల్లి రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 256-%దీ%1 లో 45 సెంట్ల గాను 40 సెంట్లు ఆన్లైన్ లో ఎక్కించారని 256-%ూూ%1 లో 1.50 సెంట్ల గాను అదనంగా 8 సెంట్లు ఎక్కించారని ఈ భూమి ప్రస్తుతం వినుకొండ కోర్ట్ (దావా నెంబర్ 171/2011 ) విచారణలోన్నా రెవిన్యూ అధికారులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి కోర్ట్ వివాదాల్లో ఉన్న భూమిని కూడ ఆన్లైన్ చేశారని ఎమ్మెల్యే కి వివరించారు.సర్వే నెంబర్ 256-%దీ2,దీ%1 లో 2 ఎకరాలకు గాను 4 సెంట్లు తగ్గించారు. సర్వే నెంబర్ 220-1-2 లలో 2.40 సెంట్లకు గాను 20 సెంట్లు తగ్గించారని సర్వే నెంబర్ 48/2%ూూ%-12 లో 1.74 గాను 85 సెంట్లు మాత్రమే ఆన్లైన్ చేశారని 256/%ూూ%1 లో 1.50 సెంట్ల ని కోర్ట్ లో దావా నడుస్తున్నా కాని రెవిన్యూ అధికారులు ఆన్లైన్ చేశారని, అదే విధంగా ఉన్న భూమి కంటే పక్క భూమిని కూడ 8 సెంట్లు అదనంగా బోనస్ గా వారికి ఎక్కించారనిఎన్నికలకు ముందు పనిచేసిన తహసీల్దార్, మండల సర్వేయరు, సచివాలయ సర్వేయర్, గ్రామ రెవిన్యూ అధికారి అందరూ కలిసి ఈ భూ కుంభ కోణంలో ఉన్నారని తెలిపారు. బాధితులకు న్యాయం చేసి అక్రమాలకు పాల్పడ్డ రెవిన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జీవి ఆంజనేయులుని ప్రజా సంఘాల నాయకులు కోరారు. పిడిఎమ్ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరావు, పిడిఎమ్ జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి,రజక సంఘం అధ్యక్షులు సురభి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం అధ్యక్షులు వి.కోటా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర విజయోత్సవ ర్యాలీ



అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసి నియోజకవర్గానికి విచ్చేసిన బోనెల విజయేంద్ర కి ఘన స్వాగతం పలికిన ప్రజలు

పార్వతీపురం జూన్ 26 (నిజం న్యూస్) : పార్వతీపురం నియోజకవర్గం శాసన సభ్యులు బోనెల విజయచంద్ర ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మ్నెట్ట మ్నెదటి సారిగా నియోజకవర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం, జన సేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఘన స్వాగతం పలికారు. విజయనగరం నుండి పార్వతీపురం వరకు పెద్ద సంఖ్యలో కార్లు కాన్వాయ్ వాహనాలుతో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. మహిళలు రోడ్డు పోడువున హారతులు ఇస్తూ పూల వర్షం కురిపిస్తూ, ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు జై జై లు కొడుతూ విజయ్ చంద్ర నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ప్రజలు, నాయకులు పూల మాలలు వేసి ఘనంగా ఎమ్మెల్యే ను స్వాగతించారు. నియోజకవర్గం అంతా ఒక సారి దద్దరిల్లింది. ఎమ్మెల్యే గా ఇంతటి ఘన విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకులకు రుణ పడి ఉంటాను అని, నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని నియోజకవర్గాన్ని సుందర నగరముగా తీర్చిదిద్దుతానని మరొకసారి తెలియజేశారు.

## టీచర్స్ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం రూరల్: జూన్ 26(నిజం చెపుతాం న్యూస్ కడియం)

మండలంలోని దుళ్ల జెడ్.పి హై స్కూల్ ఆవరణలో యూటిఎఫ్ కడియం మండల శాఖ ఆధ్వర్యంలో విజయ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ (రాజమహేంద్రవరం) వారు సమాకూర్చిన టీచర్స్ డైరీని, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి బుధవారం ఆవిష్కరించారు. అలాగే దామిరెడ్డిపల్లి నెం.1 పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాణిక్యం సత్య వెంకట నాగేశ్వరరావు సమాకూర్చిన సి.ఎల్ బుక్స్ ను కూడా గోరంట్ల ఆవిష్కరించారు. ముందుగా హైస్కూల్ నందు "వాష్" సంస్థ ఆర్థిక సహకారంతో నూతనంగా నిర్మించనున్న వంటసాల భూమిపూజ కార్యక్రమాన్ని గోరంట్ల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, అధికారులు, యూటీఎఫ్ నాయకులు, వాష్ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినుకొండలో మంచినీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోండి

- **మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు**
- **చెరువు వద్ద కరెంటు పోయింది నీళ్లు వదలడం ఆలస్యం అవుతుంది**
- **పట్టణంలో మూడవ లేక నాల్గవ రోజు మంచి నీటి విడుదల చేస్తున్న మున్సిపాలిటీ**



నీటి చౌర్యం అరికట్టలేకపోతున్న మున్సిపల్ అధికారులు

సింగర చెరువు పూర్తి స్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు

వినుకొండ రూరల్ జూన్ 26 (నిజం చెపుతాం) వినుకొండ పట్టణంలో మంచినీటిని వినుకొండ మున్సిపల్ అధికారులు నీళ్లు వదిలిన రోజు నుండి మూడవ రోజు నాల్గవ రోజు తిరిగి మంచినీరు విడుదల చేస్తున్నారు. ఎక్కువగా చెరువు మోటార్ ల వద్ద కరెంటు పోయిన కారణంగా నీళ్లు వదలడం ఆలస్యం అవుతుందని వాట్సాప్ సందేశాలు పంపుతుంటారు. వినుకొండ పట్టణంలో కొన్ని ప్రాంతాలలో వైసిపి నాయకులు మంచినీటి కుళాయిలను తమ వ్యాపారాలకు ఉపయోగించుకుంటున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఓ లాడ్జి యజమాని ఏకంగా నిబంధనల కు విరుద్ధంగా లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసుకుని చుట్టు ప్రక్కల గృహ వినియోగ టాప్ లు ఉపయోగించుకోవడం మున్సిపల్ అధికారులకు సిబ్బందికి తెలిసినా పట్టించుకోలేదు అతను మున్సిపల్ కౌన్సిలర్ కావడంతో నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్న పట్టించుకునే నాధుడే లేదు. వినుకొండలో నీటి ఎద్దడి గుర్తించిన ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు బుధవారం చెరువును పరిశీలించి స్థానికంగా తీసుకోవలసిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.టిడిపి హయాంలో పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి 161 కోట్లు నిధులను కేంద్రం నుండి తీసుకొస్తే ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. 70 శాతం కేంద్రం నిధులు ఇస్తే 30% రాష్ట్ర వాటా చెల్లిస్తే శాశ్వతంగా త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యేదని, నాడు ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన రాష్ట్రవ్యాప్తంగా 3 వేల కోట్లు త్రాగునీటి పథకం నిధులు నిలిచిపోయాయన్నారు. తిరిగి ప్రజలు మాకు అవకాశం ఇచ్చారని, మూడేళ్లలో వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పథకాన్ని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే చెరువుకు వెనుక భాగంలో ఉన్న చెరువును శుభ్రం చేసి, చెరువు మట్టాన్ని పెంచి త్రాగునీటిని నింపేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, జనసేన నాయకులు నిశంకరావు శ్రీనివాసరావు, నాగశ్రీను రాయల్, మున్సిపల్ కమిషనర్, డి ఈ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా లో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న జిల్లా పోలీసు అధికారులు, విద్యార్థులు

పార్వతీపురం జూన్ 26 (నిజం చెపుతాం న్యూస్): ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీనీ ప్రారంభిచారు. ఈ ర్యాలీనీ పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి మెయిన్ రోడ్ గుండా ఎస్బిఐ బ్యాంక్ వరకు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు జిల్లా అంతట ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల(డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలను గురించి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, అందుకే దేశభవిష్యత్తును కృంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికడదామన్నారు. ప్రతి ఏటా జూన్ 26న మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. యువతను చెడు మార్గం వైపు నడిపించే మాదకద్రవ్యాలు అమ్మకాలు లేదా వినియోగించిన వారి గురించి సమాచారం ఇచ్చి డ్రగ్స్ నివారణలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు.మాదకద్రవ్యాలు అమ్మకాలు లేదా వినియోగించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

అవగాహన ర్యాలీలో జిల్లా ఎస్పీ తో పాటుగా అడిషనల్ ఎస్పీ డా ఓ. దిలీప్ కిరణ్ , ఏ.యస్.పి సునీల్ షరోన్ ఐ.పి.ఎస్., , పార్వతీపురం పట్టణ సి.ఐ., పి.వి.వి.ఎస్.ఎన్.కృష్ణారావు , పార్వతీపురం పట్టణ య.ఐ., బి. రవీంద్ర రాజు , ఇతర అధికారులు, సిబ్బంది మరియు కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తొలి బహుజన చక్రవర్తి ఛత్రపతి సాహు మహారాజ్ 150వ జయంతి



వినుకొండ రూరల్ జూన్ 26(నిజం చెపుతాం) రిజర్వేషన్ల పితామహుడు, తొలి బహుజన చక్రవర్తి ఛత్రపతి సాహు మహారాజ్ గారి 150వ జయంతి సందర్భంగా వినుకొండ పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు.బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వినుకొండ రాంబాబు మాట్లాడుతూ కొల్హాపూర్ సంస్థానంలో అప్పటి పరిస్థితులలో మార్పు కోసం రిజర్వేషన్లు అమలు చేసి గొప్ప సంస్కరణలకు బీజం వేశారని కొనియాడారు అంతే కాకుండా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సాహుమహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో భారత రాజ్యాంగంలో యస్ సి, యస్ టి, బిసి మైనార్టీ ప్రజలకు రిజర్వేషన్లు కల్పిచటం జరిగిందని ఈ రిజర్వేషన్ల ద్వారానే బహుజనులు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారని తెలియజేస్తూ, నేటికీ దళితులు అవమానాలకు గురౌతున్నారని రాజ్యాధికారదిశగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. 151 ఏళ్ళ క్రితమే రిజర్వేషన్ లకు శ్రీకారం చుట్టి దళిత బలహీన వర్గాలకు ఒక దిశానిర్దేశం చేసిన సాహుమహారాజ్ ని భారతావనిలో పాలకులు మరచినా ప్రతి దళిత బహుజనులు గుర్తు చేసుకొని ఆ మహనీయుల అడుగుజాడల్లో నడవాలని కోరారు. వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ మాసిపోగు ఏసోబు గారు మాట్లాడుతూ చత్రపతి సాహు జి మహారాజ్ ఆశయాలను బహుజన్ సమాజ్ పార్టీ నెరవేరుస్తుందని ఈ దేశంలో సమానత్వం రావాలంటే బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ పట్టణ ఉపాధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కంభంపాటి నాగ వంశీ, రాష్ట్ర మీడియా సమన్వయకర్త సంగం శ్రీకాంత్ రెడ్డి, పట్టణ ట్రెజరర్ ఏనుబరి వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే. వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం: జూన్ 26(నిజం చెపుతాం న్యూస్) ప్రజలు బలవర్ధకమైన ఆహారం ఆకుకూరలు, కాయగూరలు, బెల్లం, పప్పు దినుసులు వంటివి ఆహారం తీసుకోవడం వలన హిమోగ్లోబిన్ శాతం పెరిగి తద్వారా రక్తహీనతను అధిగమించవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.జిల్లా లో ఎనీమియా ముక్తి భారత్ అమలు పై కేంద్ర బృంద సభ్యులు జితేంద్ర సింగ్ మరియు ఎస్. పూజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డా. కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో అనీమియా ముక్తి భారత్ అమలు తీరును పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందం పరిశీలకులు జితేంద్ర సింగ్ మరియు ఎస్. పూజ సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్లతో అమలవుతున్న ఎనీమియా ముక్తి భారత్ పనితీరును గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర బృంద సభ్యులు పాలచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎనీమియా ముక్తి భారత్ కార్యక్రమం ఏ విధంగా అమలు జరుగుతుందో పిహెచ్సి వైద్యులు డాక్టర్ బెండిక్ట్ గారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాలచర్ల లో ఉన్న ప్రాథమిక పాఠశాలను మరియు అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలకు అందించే ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రమే గురించి మరియు అంగన్వాడి సెంటర్ల నందు ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు వారమునకు రెండు రెండుసార్లు ఇచ్చే ఐఎఫ్ఏ సిరప్ల గురించి తెలుసుకున్నారని తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర బృంద సభ్యులు రక్తహీనతను పూర్తిగా అరికట్టడానికి చిన్నపిల్లలకు, కౌమార దశలో ఉన్న పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీల లో ఉన్న రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వారికి తగిన విధంగా ఐ ఎఫ్ ఏ మందులను అందించాలని సూచించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీవియర్ ఎనీమియా ఉన్న కేసులను గుర్తించి వారికి ఐరన్ సుక్రోస్ ను సెలైన్ ద్వారా ఎక్కించడం గురించి మరింత తీవ్ర స్థాయిలో ఉన్న రక్తహీనత కలిగిన వారిని రెఫరల్ ఆసుపత్రి కి పంపించి తగిన విధంగా చికిత్స చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డా. ఎన్. రాజకుమారి,ప్రోగ్రాం ఆఫీసర్లు డా. మౌనిక ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ డా. హరిచంద్ర ప్రసాద్, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా పారిశుద్ధ్య డ్రైవ్ లు నిర్వహించాలి

పార్వతీపురం/ పాలకొండ, జూన్ 26 (నిజం చెపుతాం న్యూస్) : వర్షాకాల సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా గ్రామాల్లో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. పాలకొండ నగర పంచాయితీ పరిధిలోని కస్పా వీధి, గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను బుధవారం పరిశీలించారు. ఆవాసాల ముందు మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండటం గమనించి మున్సిపల్ కమిషనర్ సర్వేశ్వర రావును ప్రశ్నించారు. మురుగు కాలవల్లో నీరు పారే విధంగా కాలువల్లో పూడికతీత పనులు నిర్వహించాలన్నారు. చేతి పంపు కొలాయిల వద్ద, మురుగు కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా లార్వా నిర్మూలనకు క్లోరినేషన్ పిచికారి పనులు జరిపించాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పనులు చేపట్టాలన్నారు. నీరు కలుషితం కాకుండా మంచినీటి సరఫరా పైపులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు అంటు వ్యాధులు, మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల బారిన పడకుండా ఇప్పటికే పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గరుగుబెల్లి మండలం తోటపల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు నిర్వహిస్తున్న మురుగు కాలువల్లో పూడికతీత పనులు నిశితంగా పరిశీలించారు. జల జీవనం మిషన్ క్రింద ఏర్పాటు చేసిన ఇంటింటికీ తాగునీరు కొలాయిలు ప్రజలు సరిపడా తాగునీరు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. నాలుగు వేల లీటర్ల నీరు సామర్థ్యం గల తాగునీటి ట్యాంకు ద్వారా సరిపడా తాగునీరు అందిస్తున్నట్లు అర్ డబ్ల్యూ ఎస్ అధికారులు తెలిపారు. మంచినీటి ట్యాంక్ శుభ్రతకు వినియోగించే కిట్లు అందుబాటులో ఉన్నాయా, ఎప్పుడు శుభ్రపరిచినది, నీటి పరీక్షలు నిర్వహణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పాలిథిన్ కవర్ లు, చెత్త పేరుకుపోకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించి పరిసరాల పరిశుభ్రత పాటించేలా భాగస్వామ్యం చేయాలని అన్నారు.

## ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం హర్షనీయం: ఆరేళ్ల సైదులు



మునుగోడు జూన్ 26 నిజం చెబుతాం: ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని ఒకే దబాలు మాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించడం హర్షనీయమని మునుగోడు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు...

## రిపోర్టర్ నాగరాజుకు 5000 వేల రూపాయలు 50 కేజీల బియ్యం అందజేసిన టీజేయు జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న



ఆత్మకూరు(ఎం) జూన్ 26(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని తుక్కపురం గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆత్మకూరు మండలం అధ్యక్షులు గడ్డం నాగరాజు,తండ్రి గడ్డం మురళి దశ దినకర్మ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ మరియు జిల్లా కమిటీ చేతుల మీదుగా రిపోర్టర్ నాగరాజుకు 5000/- వేల నగదు రూపాయలు, 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ మాట్లాడుతూ.. జిల్లాలో జర్నలిస్టులకు ఏ ఒక్కరికి ఆపద వచ్చినా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్,షేక్ అజిజ్,మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి గారి గోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ డైనమిక్ లీడర్ సురేష్ యాదవ్**



సంస్థాన్ నారాయణపురం జూన్26 (నిజంచెవ్పుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం త్వరలో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడబోయే మంత్రివర్గ విస్తరణలో మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి అని కాంగ్రెస్ డైనమిక్ లీడర్ సురేష్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన దోపిడీని అక్రమాలను ఎదిరించి ప్రభుత్వాన్ని గద్దెదింపిన లీడర్ రాజగోపాల్ గోపాల్ రెడ్డి,భువనగిరి ఎంపీ అభ్యర్థిని అన్ని తనై ముందుండి గెలిపించిన నాయకుడు రాజగోపాల్ రెడ్డి,వారికి మంత్రి పదవి కల్పించినట్లయితే మునుగోడు తో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకుపోతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజపేట పాల సొసైటీ చైర్మన్ గా సందిల భాస్కర్ గౌడ్



రాజాపేట,జూన్ 26 (నిజం చెపుతాం)రాజపేట మండల కేంద్రంలోని మదర్ డైరీ పరిధిలోని పాల సొసైటీ చైర్మన్ గా సంధిల భాస్కర్ గౌడ్ ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన చైర్మన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చెప్పారు.నూతన డైరెక్టర్లుగా అమ్మపురం పద్మ,చెలిమలపల్లి నాగరాజు లు ఎన్నికయ్యారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులతోపాటు కాంగ్రెస్,బిజెపి ఇతర పార్టీల నాయకులు ఎన్నికకు కృషి చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు.అనంతరం భాస్కర్ గౌడ్ ను పలువురు ప్రజాప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు డైరెక్టర్లు పాడి రైతులు పలువురు అభినందించి సత్కరించారు.

## బాబోయ్.... కుప్ప కూలిన మిర్చి ధరలు

**కోల్డ్ స్టోరేజీల్లో కొండల్లా పెరిగిపోతున్న ...నిల్వలు.**

**అయోమయంలో.... మిర్చి రైతన్నలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని వేడుకోలు.**



హైదరాబాద్ ప్రతినిధి జూన్ 26 నిజం చెపుతాం

ఆరుగాలం పాటు చమటోడ్చి పండించిన మిర్చీ పంటను అమ్ముకుని నాలుగు కాసులు చూస్తామనుకున్న రైతుకు ధరలు పడిపోవడంతో నిరాశ ఎదురైంది. ఎగుమతులు ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతాయా అని ఆశగా ఎదురుచూస్తున్నారు.

రాష్ట్రంలో మిర్చి ధరలు పతనమయ్యాయి. గత ఏడాది మేలో క్వింటాల్ మిర్చి కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.26,500 పలికాయి. ఈ ఏడది ధరలు తగ్గడంతో క్వింటాల్ కనీస ధర రూ.8 వేలు, గరిష్ట ధర 20,700కి పడిపోయింది. తేజ మంచి రకానికి చెందిన మిర్చీ మాత్రమే క్వింటాల్ రూ.19,500 ధర పలుకుతోంది. మిగిలిన అన్నిరకాల మిర్చి ధరలు గణనీయంగా తగ్గాయి. ఎగుమతులు ప్రారంభంకాకపోవడంతో కోల్డ్ స్టోరేజీల్లో మిర్చీ నిల్వలు పేరుకుపోతున్నాయి. ఇప్పటికే 75 లక్షల మిర్చి బస్తాలు అక్కడ నిల్వ ఉన్నాయి.తెలంగాణ ,ఆంధ్ర రాష్ట్రాల్లోనూ, వరంగల్, ఖమ్మం పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఉన్న కోల్డ్ స్టోరేజీలల్లోనూ 75 లక్షల పైచిలుకు బస్తాల పంట నిల్వ ఉంది. ఒక్కో బస్తా 40 కిలోలు ఉంటుంది. ఉత్పత్తి పెరడం వల్ల ధర రోజురోజుకీ తగ్గుతుండటం... రైతులను ఆందోళనకు గురి చేస్తోంది.

## డ్రగ్స్ నిర్మూలన అవగాహన ర్యాలీ




ఉ:09:00 గం. స్థలం: సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి ప్రారంభం.

డ్రగ్స్ దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా యంత్రాంగం అధ్వర్యంలో ఈరోజు ఉ.09:00 గం.లకు సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి మిని ట్యా%శీ%క్ బండ్ వరకు అవగాహన ర్యాలీ కలదు.

## ప్రజాపంథా రాష్ట కార్యదర్శి కామ్రేడ్ డి.వి.కె అన్నకి విప్లవ జోహార్లు.




కొత్తపల్లి శివకుమార్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)సూర్యాపేట జిల్లా కార్యదర్శి

నేటి భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా విప్లవ పంథాని రూపు దిద్దిన ప్రజాపంథా రూపాకర్త కామ్రేడ్ దుర్గంపూడి వెంకటకృష్ణారెడ్డి డివికే 2వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ అతివాద, మితవాద, పిడివాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ అనేక ఇబ్బందులను అధిగమించి అనేక సవాళ్లకు దీటుగా సమాధానం ఇస్తూ విమర్శించే వారిని ఆలోచించేలా నూతన విప్లవ పంథాని రచించిన మహెూన్నత విప్లవకారుడని అన్నారు.నేటి భారతదేశంలో అతివాద ,మితవాద, పిడివాద సిద్ధాంతాలతో విప్లవాన్ని సాధించలేరని భారతదేశం విభిన్న సంస్కృతుల, సాంప్రదాయాలతోటి మిగతా దేశాలకు భిన్నంగా ఉంటుంది అన్నారు. ఇక్కడ కేవలం ప్రజల్లోకి మార్క్సిజాన్ని తీసుకెళ్లి,విప్లవ పంథాతో ప్రజల్లో చైతన్యం నింపేలా చేసి,ప్రజాయుద్ధ పంథా ద్వారా ప్రజలను చైతన్యపరిచి, సాయుదులుగా మలచి రాజ్యంపై యుద్ధం చేసేలా తయారు చేయడమే అసలైన విప్లవ మార్గమని అదే ప్రజాపంథా దిశా నిర్దేశమని అన్నారు. నూతన ప్రజాతంత్ర విప్లవం సాధించాలంటే ప్రజలకు దూరంగా ఉంటూ వివిధ పేర్లతోటి విప్లవాన్ని సాధించడం కష్టమని,ప్రజాపంథానే భారత దేశంలో సరైన విప్లవ మార్గమని విప్లవానికి దిశా నిర్దేశమని చాటి చెప్పి ఆచరణలో చూపిన మహెూన్నత విప్లవ రూపశిల్పి కామ్రేడ్ డీవికె అని అన్నారు. కామ్రేడ్ డివికె ఆశయాలను, ఆలోచనను ప్రజాయుద్ధ పంథాని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను విప్లవం వైపు మళ్లించి ఈ దోపిడీ పాలనపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, పిడమర్తి లింగన్న, ఐఎఫ్టియూ జిల్లా సహయ కార్యదర్శి వీరబాబు, కోశాధికారి వాజిద్, గులాం హుస్సేన్,ఉపేందర్, సైదులు, మల్లన్న,నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసినప్పుడే టీచర్లకు గుర్తింపు



పూర్వ మాధ్యమిక విద్య మూడు రోజుల శిక్షల కార్యక్రమం ముగింపు

ఐసిడిఎస్ సిడిపిఓ.. వెంకటరమణ.

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 26 నిజం చెపుతాం

గ్రామాల్లోని అంగన్వా టీచర్లు అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని ఐసిడిఎస్సీడీపీఓ వెంకటరమణ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవన్లో పూర్వ మాధ్యమిక విద్య మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపులో పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి టీచర్స్ తమకు ఇచ్చిన రికార్డులను తప్పనిసరిగా పూర్తి చేయాలని కోరారు. విద్యార్థులు విద్యార్థి దశలో చదువులో రాణించుటకు మూలకారణం అంగన్వాడి టీచర్ లేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మంగమ్మ లక్ష్మీ అనురాధ ట్రైనింగ్ పొందినవారు స్వరూప ,వాణి ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## మత్తులో భవిష్యత్ ను కోల్పోతున్న యువత

ఎంపీడీవో వెంకటేశ్వరరావు



పెన్ పహాడ్ జూన్ 26 నిజం చెపుతాం:

మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం సందర్భంగా మండల అభివృద్ధి అధికారి జన్జనాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అనగా మానవ శరీరానికి హాని కలిగించే కొన్ని పదార్థాలు. వీటిని ప్రపంచమంతా డ్రగ్స్ అని వ్యవహరిస్తారు. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనము (ఆడిక్షన్ ). ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనది. ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావం చూపిస్తాయి అని ఆయన అన్నారు. .పెన్ పహాడ్ ఎస్ఐ పెరిక రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు మత్తుపై వచ్చే సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5.6 శాతం జనాభా అనగా 185 మిలియన్ల మంది ఇలా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి అన్నారువీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయినిర్భాగ్యులౌతున్నారు అని అన్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత వీటినిసంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరు అని తెలిపినారుమాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్ని చేసింది. ఈ మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని తెలిపినారు, మండల వైద్యాధికారి స్రవంతి మాట్లాడుతూ పలు రకాల మత్తు పదార్థాలు తీసుకోవడం వలన తీసుకున్నప్పుడు మనిషి వాస్తవ పరిస్థితికి భిన్నంగా ఆలోచించాలా చేస్తాయి. డెలీరియం అనే దశకు దారి తీసిన తర్వాత రాత్రికి, పగటికి తేడా తెలియదు.ఉదాహరణకు చేతిలో ఫోన్ లేకపోయినా ఫోన్ ఉన్నట్లు ఊహించుకోవడం, కిటికీలను ద్వారాలని భావించడం, లేని మనుషులను ఉన్నట్లుగా ఊహించుకోవడం లాంటివి జరుగుతూ ఉంటాయని ఆమె తెలిపినారు మండల విద్యాధికారి నకిరేకంటి రవి, ఏపిఎం అజయ్, ఒగ్గు సోమయ్య, వరకాల అంజయ్య, మధుసూదన్ రెడ్డి, నాగయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఈద్గాకు కేటాయించవద్దు

- **ముస్లింలు లేని చోట ప్రభుత్వ భూమిని ఈద్గాకు ఎలా ఇస్తారు అని రైతులు ఆందోళన.**
- **గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక మహిళ నాయకురాలు తన చెప్పిందే విధంగా అధికారులు వచ్చి సర్వే చేసి ఈ స్థలం ఈద్గాకేటాయించాలని తెలిపారు.**



నేరేడుచర్ల 26(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో పాత నేరేడుచర్ల గ్రామం డంపింగ్ యార్డ్ వద్ద ఈద్గాకు స్థలం కేటాయించవద్దని రైతులు కోరారు ముస్లిం కుటుంబాలు లేని తమ ప్రాంతాల పరిధిలో ప్రభుత్వ భూమిని ఈద్గా కు కేటాయించవద్దని పాత నేరేడుచర్ల కమలా నగర్ ప్రాంత ప్రజలు నేరేడుచర్ల తాసిల్దార్ సైదులు గౌడ్ కిబుధవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆ ప్రాంతాల ప్రజలు మాట్లాడుతూ పాత నేరేడుచర్ల కమలానగర్ మధ్యలో సర్వే నెంబర్ 633లో ప్రభుత్వ భూమి ఉన్నదని ఆ భూమి నీ ఈద్గా నిర్మాణానికి తమకు అనుమతిచ్చారని ఒక వర్గం వారు గతంలోభూమి స్వాధీన పరచుకోవడానికి వచ్చారని అప్పుడు రెండు గ్రామాల వారు ఏకమై వారిని వారిని అడ్డుకొని ఆ స్థలం నుండి నుంచి పంపించేశామని అసలు ముస్లిమ్స్ ఏ లేని మా ప్రాంతాలలో ఆ భూమిని వారికి ఎలా కేటాయిస్తారని అన్నారు. ప్రభుత్వ భూమి సర్వే చేయడానికి వచ్చిన ప్రభుత్వ అధికారులను అడ్డుకున్న ఆ ప్రాంతాల ప్రజలు.ఈ ప్రభుత్వ భూమిని ఇల్లు లేని నిరుపేదలు కేటాయించాలని లేదా ప్రభుత్వ కార్యాలయాల కు కేటాయించాలని గత 50 సంవత్సరాలు గా బతుకమ్మ పండుగ ఈ ప్రాంతంలో నిర్వహిస్తున్నామని దానికైనా కేటాయించాలని తాసిల్దార్ ను కోరారు. తాసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చిన రైతులు కోణతం నర్సిరెడ్డి సంకలమద్ది సత్యనారాయణరెడ్డి తాళ్ల నరేందర్ రెడ్డి పందిరి సైదిరెడ్డి రమాదేవి, పూర్ణచంద్రరావు, పందిరి నర్సిరెడ్డి వెంకటమ్మ వెంకటరెడ్డి రామిరెడ్డి, తాళ్ల వెంకటరెడ్డి తాళ్ల రవీందర్ రెడ్డి అమృత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ప్రతాపరెడ్డి అనిత, లీలమ్మ విజయ, సుజాత, కోటమ్మ, పద్మ రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడని డ్రగ్స్, గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.. ఎంఎల్ఏ-బత్తుల లక్ష్మారెడ్డి




మిర్యాలగూడ టౌన్ జూన్ 26 (నిజం చెపుతాం)

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన ర్యాలిని జెండా ఊపి ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ గారు పట్టణంలోని 2 టౌన్ స్టేషన్ వరకు ర్యాలీ లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.. అలాగే మన మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొద్ది సంవత్సరాలుగా గంజాయి, డ్రగ్స్ లాంటి మారక ద్రవ్యల వ్యసనాలకు ఎంతో మంది యువత బానిసలుగా మారి వారి జీతంతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు .. కానీ ఇకపై అలాంటి పరిస్థితి ముందు ముందు ఉండకుండా మిర్యాలగూడ నియోజకవర్గం గంజాయి, డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని మేము బలంగా నిర్ణయించుకున్నాం ... గంజాయి, డ్రగ్స్ నీ పూర్తిగా నిర్మూలన చేసేందుకు పోలీస్ సిబ్బంది కూడా సీక్రెట్ సెర్చింగ్ చేస్తూ దాదాపు ఈ రెండు నెలల లోనే ఎంతో మంది డ్రగ్స్, గంజాయి వ్యాపారం చేసే వారిని మరియు సేవించే వారిని పట్టుకోవడం జరిగింది.. పోలీస్ అధికారుల కృషికి వారిని అభినందిస్తున్నాము .. ఈ గంజాయి, డ్రగ్స్ సేవించే వారి, వ్యాపారం చేసే వారి వివరాలు ఎవరికి తెలిసినా వెంటనే పోలీస్ వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము అని అన్నారు.. అదేవిధంగా ప్రతీ పాఠశాలలో, కాలేజీలో ఉదయం ప్రార్ధన సమయంలో ఈ మారక ద్రవ్యాల నిర్మూలనపై కొద్దిసేపు పిల్లలకు అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## మిర్యాలగూడలో త్వరలో నాలుగు ఫ్లైఓవర్స్ నిర్మాణం.. ఎంఎల్ఏ-బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్ జూన్ 26 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ గారు... గత కొన్ని నెలలుగా ఎంతో కృషి చేస్తూ అధికారులకు సూచనలు చేస్తూ ఉన్నారు.. ఈ విషయమై ఆర్ అండ్ బి మినిస్టర్ గౌ,, శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారిని కలిసి తెలియజేయడంతో వారు సానుకూలంగా స్పందించి , మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రమాదాలు జరుగు నాలుగు ప్రమాదకరమైన జంక్షన్స్ గుర్తించి.. ఈరోజు ఆర్ అండ్ బి ఈ ఎన్ సి గారితో, ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు, ఆర్డీవో గారు, డి.ఎస్.పి గారు, ఎం ఆర్ ఓ గారు, మున్సిపల్ కమిషనర్ గారు మరియు ఇతర ఉన్నత ఆధికారులతో కలిసి ఫ్లైఓవర్ నిర్మాణం చేసే ప్రదేశాలు పరిశీలించడం జరిగింది.. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ వేములపల్లి క్యాంప్ నందు ప్రజలు రోడ్డు దాటేందుకు ఇబ్బంది పడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయి అని గుర్తించి అక్కడ అండర్ గ్రౌండ్ పాసేజ్ నిర్మాణం చేయాలని నిర్ణయించాము అలాగే మిర్యాలగూడ పట్టణంలోని ప్రవేశించే ప్రధాన రహదారి అయిన వై జంక్షన్ వద్ద మరియు నదిపాడు బైపాస్, చింతపల్లి బైపాస్, మరియు ఇదులగూడ బైపాస్ ల వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని నిర్ణయించడం జరిగింది.. మేము కోరిన వెంటనే స్పందించిన ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారిని ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అలాగే అతిత్వరలోనే ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.... అలాగే హైవే పరిధిలో ఉన్న ప్రతీ చోట సర్వీస్ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాలు కూడా చేస్తున్నట్టుగా తెలియజేశారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు...

## సురభి పాల సంఘం అధ్యక్షుని గా ఎన్నికైన సోమయ్య



ఆలేరు జూన్ 26 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని రాఘవాపురం లో బుధవారం నాడు జరిగిన సురభి పాల సంఘం కమిటీ ఎన్నికలో నూతన అధ్యక్షుని గా ఏకగ్రీవంగా ఎన్నికైన మామిడాల సోమయ్య.నూతన డైరెక్టర్లు గా మామిడాల భాను,గంగరబోయిన నాగరాజు,మల్గ యాదగిరి లు ఎన్నికయ్యారు.నూతన అధ్యకుడు,డైరెక్టర్లను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గడ్డం నాగరాజు,చుక్కల బాలయ్య,బొంకురి సంతోష్,మామిడాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవతగుడి కడపగా కాకతీయ శాసనం



ఆలేరు జూన్ 26 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక లోని సోమేశ్వరాలయ ప్రాంగణంలో గల చండికాంబ గుడి ద్వారబంధం కింద కడపగా శ్రీమతు కాకతీయ గణపతిదేవ మహారాజులు అని రాసి ఉన్న శాసన ఫలకాన్ని పెట్టారు.ఇటీవల దేవాలయం పునరుద్ధరణ సమయంలో కూడా ఈ శాసనాన్ని గమనించి తీసివుండాల్సిందనీ అభిప్రాయ పడ్డారు.ఇంకా దేవాలయంలో ఇలాంటి శాసనాలు,విగ్రహాలు నిరాదరణకు గురైందని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండె గణేశ్ తన ఆవేదనను వ్యక్తం చేసాడు.ఇప్పటికైన ఆలయ అధికారులు పట్టించుకోని ఇలాంటి విలువైన శాసనాలు,విగ్రహాలను వెంటనే ఆలయ మ్యుజియంలో బధ్రపరచాలని అన్నారు.

## మిర్యాలగూడ వాసి కి దక్కిన సేవా రత్న నేషనల్ అవార్డు 2024




మిర్యాలగూడ టౌన్ జూన్ 26(నిజం చెపుతాం). ఎన్ వి ఎన్ బ్రహ్మాచారి గారు 20 సంవత్సరాలుగా ఎలక్ట్రిషన్ వృత్తి నే నమ్ముకుంటూ,ఆపద అంటే అర నిమిషం కూడా లేట్ చేయకుండా వచ్చే వ్యక్తి,తన దైన ముద్రను వేసుకుంటూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ,ఎలక్ట్రిషన్ వృత్తి లో ఉంటూ అందరినీ తన అన్నదమ్ముల్లు,తోటి స్నేహితుల భావించి 20 సంవత్సరాల నుండి ఎనలేని సేవలు చేస్తూ,సేవే తన ఊపిరిగా భావించే మనసున్న వ్యక్తి నారా బత్తుల వెంకట నాగ బ్రహ్మాచారి కి తను చేసిన సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమ్యూనిటీ ఆఫ్ ఇండియా వారు..సేవ రత్న నేషనల్ అవార్డ్స్ 2024 అవార్డు ను మంగళవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం,బాగ్ లింగంపల్లి ల్లో జరిగిన సేవారత్న నేషనల్ అవార్డు 2024లో అవార్డు కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన సేవా తత్పరుడు ఎన్.వి.ఎన్ బ్రహ్మాచారి కి,బి.ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం గౌతమ్,రాష్ట్ర కమిటీ సభ్యులు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 రెండు లక్షల రుణమాఫీ ఆనందంలో రైతులు

కాంగ్రెస్ పార్టీ యూత్ డైనమిక్ లీడర్ బచ్చగోని కిరణ్



సంస్థాన్ నారాయణపురం జూన్26(నిజంచెపుతా):సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని మరొకసారి నిరూపితమైంది ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడానికి సర్వం సిద్ధం చేశారు కాంగ్రెస్ పార్టీ యూత్ డైనమిక్ లీడర్ బచ్చగోని కిరణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్క రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం కొరకై 31వేల కోట్ల రూపాయలని ఇవ్వడం జరుగుతుంది.ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయాలు ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యం దీనికి సహకరించినటువంటి మంత్రులకు,ముఖ్యమంత్రి కి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని లక్కారంలోని శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి 108 బిందెల తో జలాభిషేకం



చౌటుప్పల్,జూన్26 (నిజంచెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలో శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ శివలింగానికి 108 బిందెలతో గ్రామ ప్రజలు బుధవారం జలాభిషేకం చేశారు. స్థానిక కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల,మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాశం కృష్ణ,ఊదరి వెంకటేష్ మహాజన్, గుండెబోయిన ఐలయ్య,రాచకొండ శంకరాచారి, గోపబోయిన యాదయ్య,దొమ్మాటి మధుసూదన్ రెడ్డి,కాసర్ల నర్సిరెడ్డి, దేశట్ల యాదయ్య, పాశం శ్రీనివాస్,బద్రి బాలరాజు,ఎర్ర శంకర్, కడుపు ఉపేందర్, గుండెబోయిన కళమ్మ,సుర్కంటి యాదమ్మ,దంటికి మణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి ప్రైవేట్ స్కూల్లో 25 ఎరువై ఐదు శాతం సీట్లు పేద ప్రజలకు కేటాయించాలీ ..

హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ



సంస్థాన్ నారాయణపురం జూన్ 26 (నిజంచెపుతాం):మునుగోడు నియోజకవర్గంలోని సంస్థన్ నారాయణపురం మండలంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక మండల నాయకులు ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి,మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి నర్రీ స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ప్రవేశాలు జరుగుతున్నాయి కాబట్టి విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి ప్రైవేటు కార్పొరేట్ స్కూళ్లలో ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజలకు 25% సీట్లను కేటాయించాలని మనకు విద్యా హక్కు చట్టం 2009 ఒక ప్రాథమిక హక్కుగా ఈ యొక్క చట్టంలో పొందుపరచడం జరిగింది. కాబట్టి ప్రతి యొక్క సామాజిక కార్యకర్త పేద ప్రజలకు ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులకు ప్రతి ప్రైవేటు అండ్ కార్పొరేట్ స్కూల్స్ లలో ఉచిత ప్రవేశాలు ఇవ్వవలసిందిగా పోరాటాలు నిర్వహించాలని ఎవరైనా మమ్ములను సంప్రదించినట్లయితే వారికి న్యాయపరమైన సలహాలు సూచనలు తెలియజేస్తామని విద్యా హక్కు చట్టం సంపూర్ణ అమలు కోసం అవసరమైతే రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. విద్యా హక్కు చట్టం చట్టం గురించి తెలుసుకోవాలంటే 9032550076ని సంప్రదించవచ్చని పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు బాలకృష్ణ,అనిల్ కొలను ఈశ్వర్,ముషం చంద్రశేఖర్, జగన్,అనేకమంది సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు

## మత్తు పదార్థాలు స్వీకరిస్తే కఠిన చర్యలు ఎస్సై వెంకటేశ్వర్లు




మునుగోడు జూన్ 26 నిజం చెబుతాం:మునుగోడు మండల కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి గుట్కా పాన్ మసాలా సిగరెట్లు వంటి మత్తు పదార్థాలకు బానిసై చిన్నతనంలోనే ప్రాణాలు కోల్పోతున్న వారిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్యాపక బృందం రాజకీయ ప్రముఖులు యువత పాల్గొన్నారు.

## పులిపలుపుల గ్రామవాసి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పందుల ఈదయ్య అనారోగ్యంతో మృతి చెందారు..



మునుగోడు జూన్ 26 నిజం చెపుతాం: మునుగోడు మండలం పులిపలుపుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పందుల ఈదయ్య ఈరోజు అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది. ఆ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ధోటి నారాయణ మాతృదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పందుల మారయ్య, ఎంపీటీసీ బలుగూరి లింగయ్య, పందుల అంజయ్య, సయ్యద్ ముక్తార్ పాషా, కంభంపాటి సైదులు, మునుగోటి యాదగిరి, జనగాం లింగస్వామి, బోలుగూరి శంకరయ్య, బొలుగూరి యాదయ్య, బొలుగూరు గోపి తదితరులు పాల్గొన్నారు...

## ఫ్లైఓవర్ల శాంక్షన్ శుభ పరిమాణం బీసీ ఉద్యోగుల సంఘం మారం శ్రీనివాస్...



26/06/2024.. బుధవారం నిజం చెబుతాం న్యూస్.. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో బైపాస్ రోడ్ లో నాలుగు ఫ్లై ఓవర్లు నిర్మాణాలకు శాంక్షన్ చేసిన రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖామాత్యులు శ్రీ గౌరవనీయులైన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి, మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారికి, నల్గొండ లోకసభ్యులు శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి గారికి ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తూ. అశోక్ నగర్ నుండి రైల్వే స్టేషన్, రవీందర్ నగర్, చిల్లాపురం రోడ్ కూడా ఫ్లైఓవర్ సాంక్షన్ చేపిస్తే బాగుండేది ఈ క్రాసింగ్ కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి బైపాస్ లో కాలనీలు చాలా వరకు ఏర్పడటం వలన విద్యార్థులు ప్రజలు రోడ్డు క్రాస్ అవుతున్నదా ముందు భవిష్యత్తులో ఫ్లై ఓవర్ సాంక్షన్ చేపించవలసిందిగా కోరుతూ, ప్రస్తుతానికి సర్వీస్ రోడ్డు రూపకల్పన చేయవలసిందిగా మంత్రి గారు నల్గొండ పార్లమెంటు సభ్యులు మిర్యాలగూడ శాసనసభ్యులు ప్రభుత్వ అధికారులను పత్రికా ద్వారా కోరుతున్నాము..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మత్తు, మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కోదాడలో భారీ ర్యాలీ-




యువత మాదక ద్రవ్యాలతో జీవితాల నాశనం-
యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి-
కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి-
ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి-
కోదాడ,జూన్26(నిజం చెపుతాం)

గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రజలందరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ప్రజా,ప్రతినిధులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి వలన యువత పెడదారి పడుతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గంజాయి, డ్రగ్స్,మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం కాశీనాథం ఫంక్షన్ హాల్ లో కళాశాల విద్యార్థులకు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా డ్రగ్స్ తీసుకుంటే కలిగే నష్టాలను వీడియోల రూపంలో చూపించారు. డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తులో చిత్తు కావద్దని ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జీవితం అంధకారం అవుతుందని మొబైల్ ఫోన్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ మహమ్మారి నిర్మూలనకై కళాశాలల్లో,విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ ప్రమాణం చేయించారు. మత్తు పదార్థాలు సేవించిన, విక్రయించిన చట్టరీత్యా నేరమని డ్రగ్స్ విక్రయించే వారిపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు,ఎంపీపీ మల్లెల రాణి, జడ్పిటిసి కృష్ణకుమారి, కోదాడ పట్టణ సిఐ రాము, రూరల్ సీఐ రజిత రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి. సుబ్బారావు, డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వేముల వెంకటేశ్వర్లు, డాక్టర్ దశరథ, ఎస్ఐలు రంజిత్ రెడ్డి, అనిల్ రెడ్డి, నవీన్, రాంబాబు మల్లేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, డాక్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మత్తులో పడితే జీవితాలు నాశనం చేసుకో వద్దు .



నేరేడుచర్ల26(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుడిపా టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మత్తుపదార్థాలపై ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూతాత్కాలిక ఆనందం కోసం సరదాగా ప్రారంభమయ్యే మాదక ద్రవ్యాల వినియోగం క్రమంగా వ్యక్తులను బానిసలుగా మారుస్తుంది ప్రధానంగా యువత వీటికి అలవాటు పడితే వారి బంగారు భవిష్యత్తు అంధకారంగా మారడంతో పాటు వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుంది ప్రధానంగా యువత గంజాయి తదితర మత్తుపదార్థాలకు అలవాటు పడుతున్నారు వీటికి బానిసలుగా మారిన వారిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే త్వరగా కోలుకుంటారు. ఆలస్యం చేస్తే మాత్రం తీవ్ర దుష్పరిణామాల బారిన పడతారు రాష్ట్ర ప్రభుత్వం సైతం మాదకద్రవ్యాల నియంత్రణకు బకద్బందీ చర్యలు తీసుకోవాలని సూచిచారు.కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు గృహజ్యోతి విద్యుత్ పథకం వినియోగించుకోలేకపోతున్నారు. ..



బిఆర్ఎస్ ప్రభుత్వం లో రేషన్ కార్డు పేద ప్రజలకు ఇవ్వకపోవడం వలన .

200 యూనిట్లు విద్యుత్ ను ఉచితంగా పొందలేకపోతున్నారు

నేరేడు చర్ల 26(నిజం చెపుతాం న్యూస్):

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒకటైన పేదలకు గృహవినియోగ దారులకు 200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంట్ అనే దానిని అర్హులైయుండి కూడా అట్టి పథకాన్ని పొందలేక పోవడం బాదాకరమనీ గత బిఆర్ఎస్ పాలకులు పదేండ్ల నుండి రేషన్ కార్డు మంజూరి చేయనందున కార్డు పొందని నిజమైన హర్హులైన వినియోగదారులు ఉచిత కరెంట్ పథకం వర్తించక బిల్లు చెల్లిస్తూ తీవ్రంగా నష్టపోతున్నారని ప్రజా పాలన దరఖాస్తు రశీదు, కరెంట్ బిల్లు , ఆధార్ కార్డు తో బాటుగా రేషన్ కార్డు కూడా సంబందిత విద్యుత్ శాఖ వారి ద్వారా ఆన్ లైన్ చేయమంటున్నందున గత పదేండ్ల నుండి దరఖాస్తు ఇవ్వబడి కార్డు పొందని విషయం అధికారులకు , ప్రభుత్వానికి తెలిసికూడా రేషన్ కార్డు నమోదు చేయమనే నిబంధన పెట్టడం పట్ల అది వర్తించక చాలా మంది పేదలకు అన్యాయం జరుగుతున్నందున ఇట్టి విషయమై ప్రభుత్వం పునరాలోచన చేసి ఉచిత కరెంటు మంజూరు కొరకు రేషన్ కార్డు లేకున్నా వర్తించునట్లుగా సవరణ చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లగొండ పార్లమెంటు అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య పత్రికాముఖంగా ప్రభుత్వాన్ని కోరారు..



**సూర్యాపేట పట్టణంలోని నిర్మల హాస్పిటల్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన (%దీూఖఙ ఔవాఙూఙ%) మెన్స్ వేర్ బట్టల షాప్ ని ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి గారు.**




ఈరోజు సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు గురించి కలెక్టర్ గారికి వినతిపత్రం అందించిన జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్ మరియు సిఐటియు నాయకులు నెమ్మది వెంకటేశ్వర్లు

## అయ్యప్ప స్వామి దేవాలయంలో 13వ వార్షికోత్సవం



విశేష పూజా కార్యక్రమాలు

సామూహిక అన్నదాన కార్యక్రమాలు

గరిడేపల్లి జూన్ 26 (నిజం చెబుతాం)

గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామం నందలి శ్రీహరిహరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి త్రయోదశ వార్షికోత్సవ మహోత్సవము అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగినది. ఉదయం సుప్రభాత సేవ, మామిడి తోరణాలు, గణపతి పూజ, పుణ్యాహవాచనము, దీక్షాధారణ, రక్షాబంధనము, పంచగవ్య ప్రాసనము, స్వామివారికి మహన్యాస పూర్వకంగా రుద్రాభిషేకము శ్రీలక్ష్మీ గణపతి, రుద్ర, నవగ్రహ, వాస్తు హోమములు, మహాపూర్ణాహుతి, స్వామి వారికి పుష్పాలంకరణ, దేవాలయ అధ్యక్షులు అమరగాని బక్కయ్య, నారాయణమ్మ దంపతుల చేతుల మీదుగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు, పిల్లలు, చుట్టుపక్కల గ్రామల భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కొంగుబంగారమై కొలువున్న శ్రీ హరిహరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దర్శనం చాలా విశేషమని కమిటీ వారు తెలియజేశారు. పూజా కార్యక్రమాలు దేవాలయ అర్చకులు రాయప్రోలు భద్రయ్య శర్మ , శ్రీరామయ్య శర్మ, ఉపేందర్ శర్మ, పవన్ కుమార్ శర్మ, ప్రణయ్ శర్మ, అనిల్ కుమార్ శర్మ, నిర్వహించారు.

## రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయండి




నిబంధనల పేరుతో రైతులను మోసం చేయవద్దు

సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు

గరిడేపల్లి జూన్ 26 (నిజం చెపుతాం)

వానాకాలం సీజన్ ప్రారంభం అయి రైతాంగం మొత్తం వ్యవసాయ పనులలో బిజీగా వున్నారని, రైతుల పెట్టుబడికి ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా నిధులను వెంటనే ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో మాట్లాడుతూ, సీజన్ ప్రారంభం అయి వ్యవసాయ పనులు ముమ్మరంగా నడుస్తున్న తరుణం లో, రైతు భరోసా ఎవ్వరికి ఇవ్వాలి, ఏ విదంగా ఇవ్వాలి, అని అభిప్రాయ సేకరణ పేరుతో సమయానికి రైతు భరోసా నిధులు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టటం సరికాదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామీకీ అనుగుణంగా ఎకరాకు 7500 రూపాయల చొప్పున రైతుల ఖాతాలలో జమ చేసి ఆదుకోవాలని అయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## అంగన్వాడి సెంటర్ లో అన్న ప్రసన్న కార్యక్రమం

అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో.

నేరేడు చర్ల 26(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఐదో వార్డ్ కౌన్సిల్ నరసయ్య గూడెం అంగన్వాడీ సెంటర్లో చిన్నపిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ప్రసన్న కార్యక్రమం చిన్నపిల్లలకుబాలింతలకుమంచిఆహారపోషకాలనుందించాలని మండలంలోని మున్సిపాలిటీలోని అన్ని అంగన్వాడి సెంటర్లో అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సిబ్బందిని కోరారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రాజ్యలక్ష్మి అంగన్వాడీ టీచర్ బి.విజయ అంగన్వాడి ఆయా మహిళలు చిన్నపిల్లలు తల్లులు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## వేధిస్తున్న సిబ్బంది కొరతప్రజలకు వైద్య సేవలు అందేదెట్లా?

పి హెచ్ సి లో వైద్యం అందక రోగుల అవస్థలు

ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు

సిబ్బందిని నియమించాలని వేడుకోలు




పెన్ పహాడ్ జూన్ 26 నిజం చెపుతాంబీ

మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో వేధిస్తున్న సిబ్బంది కొరత ప్రజలకు వైద్య సేవలు అందించేది ఎట్లా అని ప్రశ్నిస్తున్న మండల ప్రజలు మండలంలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఆయా మండల కేంద్రాల్లో గత ప్రభుత్వాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశాయి ఈ పి హెచ్ సి లపై పర్యవేక్షణ లేకపోవడంతో సామాన్య రోగులకు వైద్యం అందని పరిస్థితి నెలకొంటుంది. పెన్ పహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దావకాన లో సిబ్బంది కొరత ఉండడంతో రోగులకు వైద్యం అందని దుస్థితి నేడు.. నాడు నిరంతరం వైద్య సేవలు అందించడంతో మోడల్ ఆసుపత్రిగా సౌకర్యాలు కల్పించారు. దీంతో అప్పటి గవర్నర్ నరసింహన్ వైద్య సేవలను పరిశీలించి వెళ్లారు అధికారుల పాలకుల నిర్లక్ష్యం కారణంగా నేడు వెలవెలబోతోంది సరైన వైద్య సేవలు అందక రోగులు ప్రైవేటు దావకానాలకు పరుగులు తీస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గతంలో వైద్య సిబ్బంది రోగులు వారి వెంట వచ్చే సహాయకులతో సందడిగా ఉండేది 24 గంటల వైద్య సదుపాయాలతో పాటు సాధారణ కాన్పులు నిర్వహిస్తుండడంతో మండల పరిధి ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల వారు చికిత్స కోసం ఈ వైద్యశాలను ఆశ్రయించేవారు. ప్రస్తుతం ఇద్దరు వైద్యులకు బదులు ఒక్కరే ఉండటం ఇద్దరు స్టాఫ్ నర్స్ రెండు ఎన్ఎంహెచ్ స్టాఫ్ నర్స్ పోస్టులు కొరత కారణంగా సమయానికి వైద్యం అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాన్పు కోసం వస్తున్న గర్భిణీలు వైద్య సిబ్బంది లేక ఇబ్బందులు పడుతూ సూర్యాపేట ఆసుపత్రికి వెళ్తున్నారు .దీంతో ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్ మూతపడింది ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకునే ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 28న తుంగతుర్తి లో ఉచిత కంటి వైద్య శిబిరం



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 26 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరిటైర్డ్ ఉద్యోగుల సంఘం తుంగతుర్తి వారి ఆధ్వర్యంలో మేడివిజన్ కంటి హాస్పిటల్ హైదరాబాద్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఈ నెల 28 శుక్రవారం రోజున ఉదయం 10 నుండి మధ్యానం 1 గంటల వరకు తుంగతుర్తి రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తుంగతుర్తి మండల అధ్యక్షుడు పోలవరపు సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ అవకాశాన్ని రిటైర్డ్ ఉద్యోగులు, పేద ప్రజలు, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు పై పునర్ ఆలోచించాలి

రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్




(సూర్యాపేట, టౌన్ జూన్ 26)

రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు. మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ ఆర్ ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో 10000 రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదు అని చెబుతున్నారు. అవి కూడా ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం అమలు చేయాలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారు పదవేల రూపాయలు కట్టినవి అమలు చేయట్లేదని అన్నారు. 142 సబ్ రిజిస్టర్ ఆఫీసులు ఉన్నవి ఒక పది మాత్రమే సుమారు సొంత భవనాలు ఉన్నవి మిగతా అన్ని అద్దె భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి వాటన్నిటిని కూడా పరిశీలించి కొత్త భవనాలు స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి సబ్ రిజిస్టర్ కార్యాలయలు ఏర్పాటు చేసి సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం చూడాలి సూర్యాపేటలో కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఎనిమిది గుంటల స్థలం భూమి యజమానులు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రిజిస్ట్రేషన్ చేశారు. కావున దానికి నిధులు కేటాయించాలని సూర్యాపేట జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. కొత్త భవనాలు ఏర్పాటు చేయాలి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ పట్టణ గౌరవ సలహాదారుడు మండాది గోపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు అయితే గాని మల్లయ్య గౌడు ఆకుల మారయ్య గౌడ్ పట్టణ కార్యదర్శి గిరీశం పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్ పట్టేటీ కిరణ్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య కిషోర్ కుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత యాంటీ డ్రగ్స్ వారియర్‌గా నిలిచి నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

**- ఖమ్మం బ్యూరో ( యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి -సీపీ సునీల్ దత్**



ఖమ్మం బ్యూరో ( నిజ%శీ% చెపుతా%శీ% న్యూస్)జూన్ 26::యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి భవిష్యత్ నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.పోలీస్, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కారించుకొని సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని అది చాప కింద నీరులా వ్యాపి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైనది అన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని పెర్కొన్నారు.మత్తు పదార్థాల రవాణా, సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తుందని, రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి వినియోగంతో జరిగే అనర్థాలపై వివిధ శాఖల సమన్వయంతో పోలీసుశాఖ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని తెలిపారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నంబర్ 8712671111 ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని అన్నారు. గడచిన ఆరేళ్ళలో 204 కేసుల్లో 265 మందిని అరెస్ట్ చేసి 11 కోట్ల విలువ చేసే 9008 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గంజాయి మత్తుకు అలవాటు పడిన 165 మందికి సైకాలజీస్ట్ ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.మాదకద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళిని రక్షించేందుకు, మాదకద్రవ్యాల వాడకం లేని సమాజాన్ని సృష్టించేందుకు తమవంతు సహకారం అందించేందుకు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని వైరా , కల్లూరు, ఖమ్మం రూరల్ డివిజన్ ఏసీపీ అధికారులు, అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఎస్ హెచ్ వోలు ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువతను, విద్యార్థులను, స్థానిక పౌరులను చైతన్య పరుస్తూ.. అవగాహన ర్యాలీ లు నిర్వహించారు. వారం రోజుల పాటు వివిధ పాఠశాలు, కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రామ్ గోపాల్ రెడ్డి , అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐలు భాను ప్రకాశ్ ,శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. న్యూస్)జూన్ 26::యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి భవిష్యత్ నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.పోలీస్, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కారించుకొని సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని అది చాప కింద నీరులా వ్యాపి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైనది అన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని పెర్కొన్నారు.మత్తు పదార్థాల రవాణా, సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తుందని, రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి వినియోగంతో జరిగే అనర్థాలపై వివిధ శాఖల సమన్వయంతో పోలీసుశాఖ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని తెలిపారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నంబర్ 8712671111 ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని అన్నారు. గడచిన ఆరేళ్ళలో 204 కేసుల్లో 265 మందిని అరెస్ట్ చేసి 11 కోట్ల విలువ చేసే 9008 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గంజాయి మత్తుకు అలవాటు పడిన 165 మందికి సైకాలజీస్ట్ ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.మాదకద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళిని రక్షించేందుకు, మాదకద్రవ్యాల వాడకం లేని సమాజాన్ని సృష్టించేందుకు తమవంతు సహకారం అందించేందుకు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని వైరా , కల్లూరు, ఖమ్మం రూరల్ డివిజన్ ఏసీపీ అధికారులు, అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఎస్ హెచ్ వోలు ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువతను, విద్యార్థులను, స్థానిక పౌరులను చైతన్య పరుస్తూ.. అవగాహన ర్యాలీ లు నిర్వహించారు. వారం రోజుల పాటు వివిధ పాఠశాలు, కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రామ్ గోపాల్ రెడ్డి , అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐలు భాను ప్రకాశ్ ,శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నివారణ పై పోలీసు వారి అవగాహన కార్యక్రమం




జూన్ 26(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణ పై అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని మానవ జీవితంలో అతి భయంకరమైన శత్రువు డ్రగ్స్ అని దానిని సేవించిన తరలించిన చట్టరీత్య క్రిమినల్ చర్యలు తప్పవని ఈ మధ్యకాలంలో విద్యార్థులు మత్తు పదార్థాలకు బాగా అలవాటు పడుతున్నారని మా సర్వేలో తేలింది కనుక విద్యార్థిని విద్యార్థులు వాటి జోలికి వెళ్లకుండా చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలి అని సందర్భంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో,ఏ ఎస్ఐ తిరుపతిరావు పోలీస్ సిబ్బంది,సాధన జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లు వెంటనే లబ్ధిదారుల ఎకౌంట్లో వేయాలి

**- సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్**



భద్రాచలం జూన్ 26 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు లబ్ధిదారులకు వెంటనే వారి వారి ఎకౌంటు లో వేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎనిమిదవ వార్డు మనుభూతుల చెరువు కాలనీలో రాజలింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా వృద్ధాప్య వితంతు వికలాంగులు మరియు ఒంటరి మహిళ పింఛన్లు లబ్ధిదారులకు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. ఏప్రిల్, మే రెండు నెలల పింఛన్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తక్షణమే ఆసరా పింఛన్లు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల లో భాగంగా ఆసరా పింఛన్లను 4000/- రూపాయలకు పెంచి అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా, పట్టణ కమిటీ సభ్యులు జీ .లక్ష్మణ్, పార్టీ సభ్యులు చిట్టెమ్మ ,సక్కుబాయి, బాయమ్మ, సీనమ్మ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కల్కి సినిమా టికెట్స్ దోపిడీ అరికట్టాలి

**- ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్వహణ**
**- అద్వాన్నంగా సినిమా థియేటర్స్**
**- అధికారులు చర్యలు తీసుకోవాలి**
**- ఎస్ కె అజీమ్,ప్రధాన కార్యదర్శి, టీడీపీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం**



భద్రాచలం జూన్ 26 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఈ నెల 27న రిలీజ్ అవ్వబోతున్న కల్కి సినిమాకు ఎప్పుడు లేని విధంగా హైదరాబాదులో ఐమాక్స్ థియేటర్లో రేటు కన్నా ఎక్కువగా రూ.375లు ఒక షోకు తీసుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా థియేటర్ యజమానులు ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచారు. సామాన్య మానవుడు అభిమాన హీరో సినిమా చూడాలంటే రూ.375లు అంటే అసలు చాలామందికి సాధ్య పడదు తెలంగాణ గవర్నమెంట్ విడుదల చేసిన జీవోలో 75 రూపాయలు పెంచమని ఉంది కానీ నిబంధనలకు విరుద్ధంగా భద్రాచలం థియేటర్ యజమానులు 375 రూపాయలు పెంచడం జరిగింది అదే కాకుండా ఆన్లైన్లో పెడుతున్నారు.దీంతో అదనంగా రూ.30లు చెల్లించాల్సి వస్తోంది. థియేటర్లు చూస్తే అంతంత మాత్రమే. పేరుకు మాత్రమే ఏసిగా, ఏసీ హాళ్లు.కనీసం గాలి కూడా రాని పరిస్థితి. ఘోరమైన సీట్లు ఏర్పాటు. సీట్ మీద కూర్చుంటే చేతులకు,కాళ్ళకి దెబ్బలు తలిగే పరిస్థితి. టాయిలెట్లు అద్వాన్నంగా ఉన్నాయి. భద్రాచలంలో ఆన్లైన్లో టికెట్స్ విక్రయం వ్యవస్థను తీసేయాలి.టికెట్లు బుకింగ్ లోనే అమ్మాలి.ప్రభుత్వం నిర్ణయించిన సాధారణ రేట్లకు టికెట్లు అమ్మాలి. అధికారులు భద్రాచలం సినిమాహాల్స్ ను తనికీ చేయాలి. తగు విచారణ చేపట్టాలి. అభిమానులకు జరుగుతున్న అన్యాయంను అరికట్టాలి.

## అయ్యప్ప కాలనీలోని సమస్యలను పరిష్కరించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు



భద్రాచలం జూన్ 26 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలం అయ్యప్ప కాలనీలోని సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం కొరకు కాలనీలోని ప్రజలతో కలిసి మాట్లాడుతున్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ రాజారావు, మిషన్ భగీరథ లైన్ ఆపరేటర్ శివ.మండల నాయకులు రత్నం రమాకాంత్,కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్,ఎండి నవాబ్, అరికెల తిరుపతిరావు, చింతాడి చిట్టిబాబు, నర్రా రాము, చుక్క సుధాకర్, తాళ్ళ రవి కుమార్, మామిడి పుల్లారావు,భీమవరపు వెంకటరెడ్డి, చెగోండి శ్రీనివాస్, తంబాళ్ళ కృష్ణార్జున్, ఒగ్గె రమణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మరియు మత్తు పదార్థాల వాడకం, రవాణా నిషేధం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే



దమ్మపేట జూన్ 26(నిజం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల కలసి ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి ఇటీవల కాలంలో యువత చెడు వ్యసనాల బారిన పడి జీవితాలను మరియు వారి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నందువలన, స్థానిక పోలీస్ వారి ఆధ్వర్యంలో మారకద్రవ్యాలు (గంజాయి)మత్తు పదార్థాలు, మరియు మద్యపానానికి దూరంగా ఉండాలని తద్వారా మన కుటుంబంతో పాటు ఈ సమాజం బాగుంటుందని,నియోజకవర్గ ప్రజలు చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా కుటుంబానికి అండగా నిలబడాలని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచించారు.అనంతరం దమ్మపేట ఎస్ ఐ సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి సేవించిన లేదా రవాణా చేసిన కఠినమైన శిక్షలు విధిస్తామని చెడు వ్యసనాల జోలికి పోకుండా పేకాట,కోడిపందాలు విషయంలోఉక్కుపాదం మోపానని ఇకపై ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేపడితే సహించేది లేదని క్రమశిక్షణగా జీవించాలని తెలంగాణ ప్రభుత్వంమారకద్రవ్యాలు గంజాయి మరియు మత్తు పదార్థాల నిషేధం కోసం కఠినంగా వ్యవహరించడానికి కొత్త విభాగాన్ని తెలంగాణ నార్కోటిక్స్ ఆథారిటీ తీసుకొచ్చిందని ముందు రోజుల్లో మరింత కఠినంగా వ్యవహరించి గంజాయి మరియు మత్తుపదార్థాల వినియోగించిన రవాణా చేసిన తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దమ్మపేట మండల నాయకులు చామర్తి గోపి శాస్త్రి,కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు,పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ ఉచిత వైద్య చికిత్స కేంద్రంమరియు మందుల పంపిణీ



భద్రాచలం జూన్ 26 (నిజం చెబుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.భద్రాచలంలో ఇండస్ట్రియల్ ఏరియాలో రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ భద్రాచలం మరియు లైన్స్.క్లబ్.ఆఫ్.భద్రాచలంఆధ్వర్యంలో ఉచిత వైద్య చికిత్స కేంద్రం మరియు మందుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి, లైన్స్ క్లబ్ మెంబర్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు, డాక్టర్ చంద్రప్రసాద్, డాక్టర్ చావా యుగేందర్, వై సూర్యనారాయణ, ఇండస్ట్రియల్ ఏరియా ప్రెసిడెంట్ వాతాడి దుర్గారావు, ప్రోగ్రాం చైర్మన్ అనుగోజు నరసింహ చారి, ఉమా శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పొమ్మనలేక పొగ పెడుతున్న యాజమాన్యం

**- బేస్ వర్క్ షాప్ క్యాంటీన్ లోకి చేరిన డంపియార్డ్ బురద**
**- మట్టి తొలగించాలని డిమాండ్ చేస్తున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు**
**- నివారణ చర్యలు చేపట్టాలి వై. రాంగోపాల్ యాదవ్( ఏఐటియుసి)**
**- సిల్వేరు గట్టయ్య యాదవ్ (ఐ ఎన్ టి యు సి) డిమాండ్**




జిల్లా ప్రతినిధి,జూన్ 26(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంపొమ్మన లేక పొగ పెడుతున్నట్లుగా పీకే ఓ సి యాజమాన్యం వ్యవహారం ఉన్నదని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) మణుగూరు ఏరియా ప్రధాన కార్యదర్శి సిల్వేరు గట్టయ్య యాదవ్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ యాదవ్ లు అన్నారు . గత రెండు రోజులుగా మణుగూరులో కురుస్తున్న వర్షాలకు ఓసి -2 ఒన్ డంప్ యార్డు కు చెందిన బురద మట్టి పీకే ఓ సి బేస్ వర్క్ షాప్ క్యాంటీన్ లోకి పెద్ద ఎత్తున చేరిందని సమాచారం తెలుసుకున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు బుధవారం ఉదయం క్యాంటీన్ సందర్శించారు . కార్మికులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీకే ఓసి అధికారుల ప్రణాళిక లోపం ఫలితంగానే క్యాంటీన్ లోకి బురద మట్టి పెద్ద ఎత్తున చేరుకుందని వారు ఆరోపించారు . యాజమాన్యానికి బొగ్గు ఉత్పత్తి పై ఉన్న దృష్టి కార్మికుల సంక్షేమంపై లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం భారీ వర్షాలు ఉంటాయన్న వాతావరణ నిపుణుల ముందస్తు సూచనల నేపథ్యంలో ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి డంప్ యార్డ్ ల నుండి వరద నీరు మళ్లింపు నకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, సత్వరమే క్యాంటీన్లో బురద శుభ్రం చేయించాలని కోరారు . ఈ కార్యక్రమంలో రవికుమార్, పెద్ద నాగయ్య ఇరు కార్మిక సంఘాల పిట్ కమిటీ, సేఫ్టీ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులు పంపిణీ



చింతకాని జూన్ 26(నిజం చెపుతాం న్యూస్): మండల పరిధిలోని తిమ్మినేని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యాయులు చిరంజీవి నాయుడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిక్షం, గీత, శ్రీదేవి, వరలక్ష్మి, కిషోర్ కుమార్, నయీం పాషా, సుగుణ శిరోమణి విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు




చర్ల జూన్ 26 (నిజం న్యూస్) మండలంలో కలివేరు గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తేగడ పంచాయతీ మేడివాయ కాలనీకి చెందిన గద్దల లక్ష్మి ( 50) కి తీవ్ర గాయాలయ్యాయి లక్ష్మి రోడ్డు దాటుతున్న తరుణంలో టీఎస్ 25 టీ 24 43 నెంబర్ గల టాటా మ్యాజిక్ ఢీ కొట్టింది. ఆమెకు తలకు బలమైన గాయాలు కావడంతో సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించారు టాటా మ్యాజిక్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు

## చేతన మీసేవ ఆధ్వర్యంలో కాపుల గోపి కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ




భద్రాచలం జూన్ 26 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెంజిల్లా.భద్రాచలంపట్టణానికి చెందిన మాలమహానాడు జిల్లానాయకులుకాపుల గోపి ఇటీవల కాలంలోమరణించడంతో కాపులగోపిదశదిన కార్యక్రమానికి చేతన మీసేవ ఆధ్వరంలో 50 కేజీల బియ్యాన్నివితరణచేయడం జరిగిందిమంగళ వారం స్థానిక ఎంపీకాలనీలోనికాపులగోపి స్వగృహానికివెళ్లి50 కేజీల బియ్యాన్ని మథర్ తెరిస్సా వ్యవస్థాపక అధ్యక్షులు కొప్పుల మురళిచేతులమీదుగావారి కుటుంబసభ్యులకుఅందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ కొప్పులమురళి తదితరులుపాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యం

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**- సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలి లేదా:హెచ్ టి టి పి ఎస్// సైబర్ క్రైమ్. జి ఓ వి.ఐ న్/ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు : ఏసిపి వెంకటరమణ**



రామగుండం జూన్ 26,(నిజం చెపుతాం)రిపోర్టర్ రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. (ఐజీ) ఆదేశాల ప్రకారం ఈరోజు సైబర్ క్రైమ్ డిసిపి వెంకటరమణ మరియు ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆర్జీ వన్ పరిధిలోని 11 ఆ మైన్ వద్ద ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై సింగరేణి కార్మికులకు అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ.... సాదారణగా ప్రజలు అత్యాశ, అమాయకత్వం వలన సైబర్ నేరాలకు గురి అవుతున్నారని అనారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారని, సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు.మహిళలను ఎరచూపి వీడియో కాల్స్ ద్వారా బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దోచుకుంటున్నారని, ఇలాంటి వాటిపై వ్యక్తిగతంగా అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. ఈ మధ్యకాలంలో పిల్లలు, యువత ఆన్లైన్ యాప్ ల ద్వారా లోన్లు తీసుకొని ఆ డబ్బులతో రమ్మీ గేమ్, ఇతర ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ మోసపోతూ ప్రాణాలు తీసుకుంటున్నారని మీ పిల్లలు మోసపోకుండా తగిన జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని, వారి ప్రవర్తన మరియు మొబైల్ ఉపయోగం పై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ బంధువులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ.. బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో,అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ.. అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎవరో తెలియని నేరస్థుడు సాంకేతికతను, ప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్ల రూపంలో దోచుకుంటున్నారని అన్నారు. ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి యుండి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా సైబర్ నేరగాని చేతిలో మోసపోయిన వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా హెచ్ టి టి పి ఎస్://సైబర్ క్రైమ్. జి ఓ వి.ఐ న్/ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.








**- గంజాయి, డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాద్యత, డ్రగ్స్ని తరిమికొట్టేందుకు అందరం చేతులు కలుపుదాం : పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్**

రామగుండం జూన్ 26, (నిజం చెపుతాం)రిపోర్టర్ పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యమని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.(ఐజి) అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్కు అలవాటు పడకుండా అవగాహన పెంపొందించే దిశగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోదావరిఖని పట్టణంలోని మున్సిపల్, టి ,జంక్షన్ నుండి గాంధి చౌరస్తా వరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అట్టి ర్యాలీకి రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలి ప్రారంబించి ప్రజలు ,విద్యార్థిని విద్యార్థులతో కలిసి పట్టణ ప్రధాన రహదారి వెంబడి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ .. యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని ఒక్కసారి డ్రగ్స్ వాడినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. సినిమాల్లో మాదకద్రవ్యాల వినియోగం అనేది యువత మనస్సులపై ప్రభావం చూపుతుంది. గంజాయి,డ్రగ్స్ వినియోగం ఒక సోషల్ స్టేటస్, ఫ్యాషన్ గా బావిస్తున్నారు. ప్రస్తుతం యువత. విద్యార్థులు,యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని,అందమైన జీవితాన్ని గడపాలని అన్నారు.యువత, విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. స్నేహితులు, దగ్గరివారు ఎవరైనా మత్తుపదార్థాలకు అలవాటు పడితే వెంటనే దూరంగా ఉండేలా కృషి చేయడం మన బాధ్యత అన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయి. ఆత్మహత్య ఆలోచనలు సైతం కలగడం, వ్యక్తులు తమను తాము గాయపరచుకోవడంతో పాటు ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాల వంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉంది. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. స్కూల్స్,కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి అక్రమ రవాణా ,సరఫరా ,విక్రియంచే వారిపై కేసులు నమోదు చేసి జైలు కు పంపడం జరుగుతుందని ఒక్కసారి కేసు నమోదు ఐనట్లయితే ,ఎలాంటి ఉద్యోగ అవకాశాలు రాక భవిష్యత్తు నాశనం అయి ఇబ్బంది పడవలసి వస్తుంది అని సూచించారు.నేను మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగం పై జరుగుతున్న పోరాటం లో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురుంచి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ.. డ్రగ్స్ భారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ కు తెలియచేస్తానని, మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా సిపి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ లింగమూర్తి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు శ్రీనివాస్, వెంకటేష్, సుగుణాకర్, రామగుండం ఎస్ఐ సతీష్, అంతర్గం ఎస్ఐ వెంకట్ లు, డాక్టర్ లక్ష్మి వాణి, ప్రజా ప్రతినిధులు, లైన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, ఎన్ సీ సీ క్యాడేట్స్, యువత,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పారిశ్రామిక కేంద్రంలో ఉచితంగా ఎర్రచందనం పంపిణీ



రామగుండం జూన్ 26, (నిజం చెపుతాం) రిపోర్టర్ రామగుండం పారిశ్రామిక కేంద్రంలో, ఉచితంగా ఎర్రచందనం మొక్కల పంపిణీ.స్థానిక రామగుండం కార్పొరేషన్ , ఒకటవ డివిజన్ , విలేజ్ రామగుండం లో కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ప్రతినిధి గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో.. గ్రామస్తులకు ఉచితంగా బంగారు కలపగా పేరు గాంచిన ఎర్రచందనం మొక్కలను బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 150 కుటుంబాలకు ఇంటికి రెండు మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ.. కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ సంస్థ ద్వారా మిత్రులు లాటుకూరి క్రాంతి కుమార్, చెన్నూరి నాగరాజుల సహకారంతో నిరుపేద, మధ్యతరగతి కుటుంబలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ ఎర్రచందనం మొక్కల పంపిణీ కార్యక్రమం తీసుకోవడం జరిగిందని, రామగుండం నియోజకవర్గంలో మొత్తం 50,000వేల కుటుంబాలకు, మొదటి విడతలో 10,000 వేల కుటుంబాలకు ఉచితంగా ఇంటికి రెండు ఎర్రచందనం మొక్కలను ఇచ్చి, వారికి బయ్ బ్యాక్ అగ్రిమెంట్ ఒక్కో మొక్కకు రూపాయలు 4,50,000 అనగా రెండు మొక్కలకు మొత్తం తొమ్మిది లక్షల రూపాయలు అగ్రిమెంట్ ఇస్తున్నామని, ప్రజలు మొక్కలను ఉచితంగా తీసుకొని మంచిగా చూసుకోని , మొక్కలను కాపాడాలని,వచ్చే డబ్బులు పిల్లల ఉన్నత చదువులకు, అమ్మాయి వివాహానికి, లేదా వృద్ధ వయసు వచ్చే సరికి ఈ డబ్బులు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. అనంతరం మొక్కల సంరక్షకులు ముక్కు నర్సయ్యను నాయకులు బద్రి రాజు షాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్రిరాజు, గ్రామస్తులు మంథని నరేష్, మహ్మద్ అబ్దుల్ ఖలీల్, మామిడి భీమయ్య, అనురాధ, స్రవంతి, స్వప్న లతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా శక్తి పథకం సద్వినియోగం చేసుకోవాలి

**- యంపీపీ కళావతి**




వరంగల్ ప్రతినిధి మే 26 నిజం న్యూస్రాష్ట్రం ప్రభుత్వం మహిళాసాధికారతకు మహిళశక్తి పథకం ప్రవేశపెట్టింది,దీనిని అర్హత ఉన్న మహిళలకు గుర్తించి వ్యాపారరంగంలో రాణించేలా తగువిదమైన నైపుణ్యాలను మెరుగుపరుస్తూ,వ్యాపార మెలకువలు నేర్పిస్తూ తద్వారా వ్యాపారరంగంలో రాణించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని తెలిపారు.స్వయం సహాయక బృందం మహిళకు ఎలాంటి ప్రీమియం లేకుండా లోన్ భీమలో రెండు లక్షల వరకు మరియు ప్రమాద భీమలో 10 ఇన్సూరెన్స్ కవరేజ్ కల్పిస్తుందని తెలిపారు. జడ్పీటీసీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేసుకునేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలనితెలిపారు. వ్యవసాయంతో పాటు అనుబంధంగా అదనపు ఆదాయం కోసం పాల దిగుబడిని పెంచుటకు డైరీ లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో మేలుజాతి పెరటి కోళ్లకు మంచి డిమాండ్ ఉన్నందున ఆసక్తి ఉన్న లబ్ధిదారులను గుతించాలని తెలిపారు , మరియు మదర్ యూనిట్కు లబ్ధిదారుల ఎంపిక చేయాలని తెలిపారు.మిల్క్ పార్లర్ కు ఒక బెనెఫిషరీస్ సకాలంలో పూర్తి చేయగలరు, ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య, యూబీఐ మేనేజర్ అనిల్ ఏపీఎం కిషన్, మండల సమాఖ్య కార్యదర్శి రాజమని,కోశాధికారి రేణుక సీసీ లు సురేశ్, రాజయ్య, కుమార స్వామి,ఎలియా,కృష్ణమూర్తి,స్వరూప,సంపత్,లావణ్య యంయస్ఏ సుజాత,సిఓ కృష్ణ,విఓఏలు కృష్ణవేణి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యా ల వాడకంపై జిల్లా పోలీస్ ల అవగాహన కార్యక్రమాలు

**- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్.**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి. జూన్ 26,( నిజం న్యూస్)గంజాయి మత్తులో పడి యువత భవిష్యత్తు కోల్పోకండి.గంజాయి లాంటి మత్తుపదర్థాలకు దూరంగా ఉండండి.అంతర్జాతీయ మాదకద్రవ్యల వ్యతిరేక దినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించిన జిల్లా పోలీసులు, మానవహారం లో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తుపదార్థాల నియంత్రణే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్తు దందాపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.డ్రగ్స్, గంజాయి విక్రేతలు, సరఫరాదారుల సమాచారం సేకరించి వారిపై నిఘా పెట్టాం అన్నారు. మాదకద్రవ్యాల వాడకంపై మహబూబాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక అవగాహనకార్యక్రమాలునిర్వహిస్తున్నారు.అనిఅన్నారు.డ్రగ్స్ గంజాయి కొనుగోలు చేస్తూ పట్టుబటిన వారిని అదుపులోకి తీసుకుని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో మార్పు కోసం రిహాబిటేషన్ సెంటర్స్ కు పంపి వారికి కొత్త జీవితం పరిచయం చేసే ప్రయత్నంలో పోలీస్ ముందడుగువేస్తుందాన్నారు.యువత మత్తు ఉచ్చులో చిక్కుకుని భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచిస్తున్నారు. తల్లిదండ్రులు సైతం ఇంట్లో పిల్లలపై చెడుదారుల్లో వెళ్లకుండా పర్యవేక్షించాలని అన్నారు.. డ్రగ్స్, గంజాయి, గుట్కాలాంటి మత్తుపదార్థాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న పోలీసులు మాదకద్రవ్యాల రహిత రాష్ట్ర నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. మత్తు విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే డయిల్ 100 లేదా మీ దగ్గరిలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, డి సి ఆర్ బి వర్టికల్స్ డిఎస్పీ మోహన్, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, విజయ ప్రతాప్ గార్లు, సీఐలు, ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పిఆర్సి లో కనీస వేతనం రూ.26,000/- లుగా నిర్ణయించాలి




**- కలెక్టరేట్ వద్ద మున్సిపల్ కార్మికుల ధర్నా.**
**- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు,**
**- యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్ము దేవేందర్, కాంపెల్లి శ్రీనివాస్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 26,( నిజం న్యూస్)మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో మహబూబాబాద్ కలెక్టరేట్ ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు , తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్ము దేవేందర్, కాంపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, ఎస్ఎంఆర్. ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మకులు పని చేస్తున్నారు. పట్టణాలలో, నగరాలలో ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా వివక్షతకు గురౌతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించబోయే 2వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. జీఓఆర్టి నెం.60, 63 లలో నిర్ణయించిన విధంగా కేటగిరీల వారీ వేతనాలను అమలు చేయాలన్నారు. జీఓఆర్టి నెం. 1037లో ప్రతిపాదించినమున్సిపాల్టీలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే నిర్ణయాలనుఉపసంహరించుకోవాలి. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్-పే కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్లో మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగానే తెలంగాణాలో కూడా రూ.21,000/-ల వేతనం చెల్లించాలి, కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దహన సంస్కారాలకురూ.30,000/-లు ఇవ్వాలన్నారు. వయస్సు మీరిన, అనారోగ్యానికి గురైన కార్మికునికి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలి. వారి కుటుంబంలోని వారసులకు అదేఉద్యోగంకల్పించాలన్నారు.ఆదివారాలు, పండుగ సెలవులు, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలి. దీన్ని వాటర్ వర్క్ కార్మికులకు కూడా వర్తింపజేయాలన్నారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు.%ా%ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మారికుంట్ల నాగన్న, జిల్లా నాయకులు తోట శ్రీనివాస్,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కాగితం శ్రీనివాస్, పార్నంది కృష్ణ, ఆకారపు విజయ్, ఆవుల వెంకన్న, ధారా వెంగళరావు, ఇమ్మడి పద్మ, పుచ్చకాయల లక్ష్మి, చెడుపాక అచ్చమ్మ,, రామస్వామి, మురళి తొర్రూరు మున్సిపల్ నాయకులు వెంకట రామ నరసయ్య, శంకర్, యాకయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలి

**- రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి.**
**- జిల్లా అధికారిని వరలక్ష్మికి సిఐటియు వినతి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 26,( నిజం న్యూస్)అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐ టి యు) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా సంక్షేమ అధికారి డి డబ్ల్యు ఓ వరలక్ష్మికి వినతి పత్రాం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు బెస్త సంపూర్ణ, ధారా స్నేహ బిందులు మాట్లాడుతూ, అంగన్వాడీలకు పెరుగుతున్న ధరల కనుగుణంగా కనీస వేతనాన్ని 26వేల రూపాయలకు పెంచాలని కోరారు. 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హాయంలో 24 రోజులు సమ్మె జరిగిందని సమ్మె కాలంలో మంత్రులు అధికారులు చర్చించి టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని హామీ ఇచ్చారు. 60 సంవత్సరాల తర్వాత వీఆర్ఎస్ తీసుకునే సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో లో ఇస్తామన్నారు. కానీ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం మెమో నెంబర్ 1334 / ఐ సి డి ఎస్ /1/ 2024 తేదీ 3. 4 .2024న విడుదల చేసింది .టీచర్లకు లక్ష రూపాయలు, హెల్పర్లకు 50,000 ,రిటర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని జీవో విడుదల చేశారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వినపత్రాలు అందజేయడం జరిగింది. గత ప్రభుత్వంలో సమ్మె సందర్భంగా నేటి మంత్రులు ఆనాడు ప్రతిపక్షంలో ఉండి అనేక హామీలు ఇచ్చారు. అంగన్వాడి టీచర్లకు ఇచ్చిన హామీలు మార్చారు .కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మెమో నెంబర్ 1334 ఉపసంహరించుకొని టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, 60 సంవత్సరాల తర్వాత వి.ఆర్.ఎస్ తీసుకునే సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, యూనియన్ జిల్లా నాయకులు గుగులోతు సరోజ, మంగమ్మ అండాలు, ఉమా, మంజుల, వీరలక్ష్మి, సరస్వతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## జూలై 7న మాదిగల ఆత్మగౌరవ క వత్తు జయప్రదం చేయాలి

**- కట్ల రాజశేఖర్ మాదిగ**



వరంగల్ ప్రతినిధి మే 26 నిజం న్యూస్ వరంగల్ జూలై 7న మాదిగల ఆత్మగౌరవ కావతు జయప్రదం కోసం వరంగల్ ట్రైసిటీ ఎస్సార్ నగర్ ఎస్సీ కాలనీలో మాదిగ యువకులు విద్యార్థులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు గంగారపు మల్లన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి గురు సతీష్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 30 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం జెండా గద్దెల నిర్మాణం ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కావాత్తు జయప్రదం మొదలగు అంశాల మీద మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ ఎమ్మెస్ పి ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోవిందు అభిలాష్ గంగారపు మల్లన్న జిల్లా ఉపాధ్యక్షుడు కవంపల్లి రవి ఎమ్మార్పీఎస్ జిల్లా డివిజన్ నాయకులు రమేష్ కళ్యాణ్ దామోదర్ అఖిల్ విజయ్ శ్రావణ్ రమేష్ ప్రభు ఎమ్మార్పీఎస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పర్యటనలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్



శేరిలింగంపల్లి, 26 జూన్ ( నిజాం న్యూస్ ) :- ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ఎంపీల ప్రమాణ స్వీకారానికి ఖమ్మం ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి గారితో, మహబూబాబాద్ ఎంపీ పొరిక బలరాం నాయక్ గారితో, %ఝూజుఔ×ఱజ% ఛైర్మన్ మువ్వ విజయ్ బాబు గారితో, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రాంచందర్ నాయక్ గారితో కలిసి హాజరయ్యారు. లోక్‌సభ గ్యాలరీలో కూర్చుని వీరందరూ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ ఢిల్లీ పర్యటనలో అతి ముఖ్యమైన విషయాలు చర్చించబోతున్నారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



మాడ్గుల జూన్ 26 (నిజం చెపుతాం): నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండ స్వయం శక్తితో వివిధ వృతులలో ఉపాధి కల్పించుకొని ఎదగాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామానికి చెందిన డొంకి మహిపాల్ హైదరాబాద్ ఎల్బీనగర్ లోని తెలంగాణ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన టీ స్టాల్ ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాడ్గుల మండల స్థానిక నాయకులతో కలిసి బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,కొల్కులపల్లి ఎంపీటీసీ బట్టు కిషన్ రెడ్డి,మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని కొండల్ రెడ్డి,ఇర్విన్ గ్రామానికి చెందిన సూదిని శ్రీనివాస్ రెడ్డి,గౌర్రె రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత గొర్రెల సమస్యపై మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం



శేరిలింగంపల్లి, 26 జూన్ ( నిజాం న్యూస్ ) :- ఈరోజు సచివాలయంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి రెండో విడత గొర్రెల సమస్యపై గొల్ల కురుమలకు తగిన న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మరియు రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్ అధ్యక్షతన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో రెండో విడత గొర్రెల పంపిణీలు డీడీలు కట్టించుకుని రెండు సంవత్సరాలు పబ్బం గడిపారు. ఇప్పటివరకు గొల్ల కురుమలు వడ్డీలకు అప్పులు తెచ్చుకొని డీడీలు కట్టి చాలా, తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 74,500 యూనిట్లు పెండింగ్లో ఉన్నాయి. కావున గొల్ల కురుమల పక్షాన నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా గొల్ల కురుమలకు తగిన న్యాయం చేయాలని కోరడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి గొల్ల కురుమల సమస్యను తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని గొల్ల కురుమల పక్షాన సానుకూలంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ కాటవేణి మహేష్ యాదవ్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు గజ్జి రమేష్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం యూత్ ప్రెసిడెంట్ కుమార్ యాదవ్ వెంకన్న శేఖర్ మహేష్ యాదవ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## ముద్విన్ మాజీ సర్పంచి యాదయ్య మృతి బాధాకరం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



మాడ్గుల/ కడ్తాల్ జూన్ 26 (నిజం చెపుతాం) :కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ యాదయ్య మృతి పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముద్విన్ మాజీ సర్పంచ్ యాదయ్య ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి యాదయ్య మృతదేహాన్ని ముద్విన్ లోని ఆయన స్వగృహంలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ సహాయంగా 5000/ రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్,ఆమనగల్,తలకొండపల్లి,మాడ్గుల మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జూలై 1న దేశ వ్యాప్తంగా కలెక్టరు కార్యాలయాలు ముందు జరుగు ధర్నాలు జయప్రదం చేయండి





శేరిలింగంపల్లి, 26 జూన్ ( నిజాం న్యూస్ ) :- యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ పిలుపు జూన్ 22,23,24 తేదీల్లో విజయవాడ లో జరిగిన యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సమావేశం నిర్ణయాలు విడుదల మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) కేంద్ర కమిటీ సమావేశాలు జూన్ 22,23,24 తేదీల్లో విజయవాడ లో యంసిపిఐ(యు) పోలిట్బ్యూరో సభ్యుడు కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ షేఖాన్ గారి అధ్యక్షతన జరిగినాయి. ఇట్టి సమావేశం నిర్ణయాలు యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి లిజూన్ 25 వ తేదీన ఓంకార్ భవన్ బాగ్ లింగం పల్లి యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేశారు. తొలుత సమావేశం యంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ సీనియర్ నాయకులు కామ్రేడ్ యస్ కే మాసూం గారు, సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ గారు,వివిధ సంఘటనల్లో మరణించిన వారందరికీ సమావేశం 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించ నైనది. కేంద్రం బిజెపి ప్రభుత్వం చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లు గాముడవ సారి కేంద్రం అధికారంలోకి వచ్చింది అని, బిజెపి కి కేంద్రం లో సీట్లు తగ్గి స్వతహాగా ప్రభుత్వం ఏర్పాటు చేసే మెజార్టీ ని ప్రజలు ఇవ్వక పోవటానికి కారణం గత పది సంవత్సరాలుగా ఏక పక్ష నియంతృత్వ, కార్పోరేట్, మత విద్వేష, విధానాలు అవలంబించి అనేక ప్రజాస్వామ్య గణతంత్ర భావాలు గలిగిన రాజ్యాంగ చట్టాలను ఉల్లంఘించి తప్పుడు అప్రజాస్వామిక చట్టాలను తెచ్చిన విధానాన్ని భారత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు అని అందులో బాగంగా జమ్మూ కాశ్మీర్ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసి రాష్ట్రాల హక్కులను కాలరాసే విదంగా 370 యాక్ట్ ను రద్దు చేసిందని, దేశ వ్యాప్తంగా ఏక పన్ను విధానం పేరుతో జి యస్ టి పేరుతో ప్రజా దోపిడీ యదేచ్ఛగా కావించింది అని, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తెచ్చిన విధానాన్ని రైతు కార్మిక పోరాటంతో ప్రతిఘటన చేసిన దొడ్డి దారిన రైతు కార్మిక వ్యతిరేక పాలన చేసింది అని, ఎన్నికల కమిషన్ నియామక పద్ధతి మార్చటం, మూడు నూతన క్రిమినల్ చట్టాలను జూలై 1 నుంచి అమలు కు పూనుకోవడం, ఆదివాసీ ప్రాంతాల్లో కార్పొరేట్ సంపన్న వర్గాల మాఫియా దోపిడీ కి యథేచ్ఛగా 2022 నూతన గిరిజన చట్టాలను తేవడం, ఇప్పటికీ స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయకుండా రైతు ల దోపిడీకి అనుకూలంగా వ్యవహరించడం, పరిశ్రమల ప్రైవేటీకరణ, రక్షణ రంగం, రైల్వే,జీవిత బీమా, విమాన యానం లాంటి అత్యంత పబ్లిక్ రంగం లో విదేశీ కార్పొరేట్ వర్గాలకు దోపిడీకి ద్వారాలు తెరువటం, సైనిక ఉద్యోగ నియామకాల్లో అగ్నివీర్ పథకం ద్వారా కాంట్రాక్టు పద్ధతిని ప్రవేశపెట్టి, ఉపా, రాజద్రోహం లాంటి నిరంకుశ చట్టాలను, ఈడి, ఐడీ, ఐటీ లాంటి సంస్థలు ద్వారా రాజకీయ ప్రత్యర్థులను అణిచివేత, జైలులో పెట్టడం ఇత్యాది ప్రజా వ్యతిరేక మను వాద ఫాసిస్టు పాలనా విధానాలను అవలంబించింది అని ఈ విధానం ఫలితమే బిజెపి 303 సీట్లు నుంచి 240 సీట్లు వద్ద ప్రజలు ఆపారని ఋ కావున ప్రజల మనోభావాలను బిజెపి గౌరవించాలని అందుకు అణుగుణంగా తాను తీసుకున్న పై ప్రజా వ్యతిరేక నిర్ణయాలు చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని భారత రాజ్యాంగ లౌకిక వ్యవస్థను పరిరక్షించేందుకు బిజెపి ప్రజా తీర్పును గౌరవించాలని కోరుతూ దేశవ్యాప్తంగా జూలై 1 వ తేదీన యంసిపిఐ(యు) కలిసి వచ్చే అన్ని శక్తులతో కలసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు చేసి భారత రాష్ట్రపతి కి మెమోరాండాలు ఇవ్వాలని కేంద్ర కమిటీ నిర్ణయం చేసింది అని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం, గాదగోని రవి, అనుభవ్ దాస్ శాస్త్రి, మహేందర్ నేహా, శ్రీ కుమార్, అడ్వకేట్ రాజా దాస్, కేంద్ర కమిటీ సభ్యులు వనం సుధాకర్, గోనె కుమారస్వామి, కుంభం సుకన్య, యండి ఖాదర్ బాషా, కృష్ణా మ్యాల్, హన్సీన్, మంగ్రామ్ లాగోవాల్, గుర్తేజ్ సింగ్, ఆర్ కమల్ సింగ్, నరేందర్ సింగ్, మహేందర్ పాండే, విశ్వకళప్పయాన్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెడ్మాస్టర్ మధుసూదన్ రెడ్డిని చట్టపరంగా శిక్షించాలి

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్.**




మహేశ్వరం, జూన్ 26 నిజం, న్యూస్ ప్రతినిధి:షాబాద్ మండలం కేసారం గ్రామానికి చెందిన బ్యాగరి రాములు కుమారుడు బ్యాగరి యాదగిరి ని అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ పోలీస్ మధుసూదన్ రెడ్డి ఆ విద్యార్థిని విచక్షణ రైతంగా కొట్టి తాళ్లతో బంధించిన మధుసూదన్ రెడ్డిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్ కు వినతి పత్రాన్ని అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత శనివారం తేదీన 22.06.24 న మధ్యాహ్నం కేసర గ్రామంలో దళితుడు బ్యాగరీ రాములు కుమారుడు బ్యాగరి యాదగిరి పదవ తరగతి చదువుతూ మైనర్ బాలుడు అదే గ్రామంలో స్నేహితులుతో ఆడుకుంటున్న సందర్భంగా పోలీస్ మధుసూదన్ రెడ్డి ఇంటి యందు ఉన్న దానిమ్మ చెట్టుకు స్నేహితులు దానిమ్మకాయ తెంపుకొన్నారని అన్నారు. యాదగిరి తాను ఒక దానిమ్మకాయను తెంపుకోవడానికి వెళ్ళాడు. అది గమనించినటువంటి రిటైర్డ్ హెడ్మాస్టర్ పోలీస్ మధుసూదన్ రెడ్డి బ్యాగరి యాదగిరి ని విచక్షణ రహితంగా కొట్టి కాళ్లకు చేతులకు తాళ్లతో కట్టేసి విచక్షణ రహీతంగా ప్రవర్తించినారనీ ఆయన తెలిపారు. అదే కాకుండా మాల, మాదిగ లంజా కొడకల్లారా మా ఇంటికే వస్తారా, మా ఇంట్లోకి రావడానికి ఎంత ధైర్యం అంటూ అనేక బూతు మాటలు తిడుతూ కులము పేరుతో దూషించడం జరిగిందని ఆయన వివరించారు. పోలీస్ మధుసూదన్ రెడ్డి అతని కొడుకు పోలీస్ జగన్ మోహన్ రెడ్డి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధిత కుటుంబానికి తగు న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్యా గారీ రాజు, రాష్ట్ర కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి అప్పలరాజు, మీడియా ఇంచార్జ్ యాదగిరి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజ్, కార్యదర్శి దినేష్, వినయ్ కుమార్, పంజాగుట్ట స్టాచ్ కమిటీ అధ్యక్షులు పుణ్య భాను ప్రకాష్, మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు సదా మహేష్, కర్కా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబ్రాయిడింగ్ కంప్యూటర్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుభాష్.**



మహేశ్వరం, జూన్ 26 నిజం, న్యూస్ ప్రతినిధి:నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ శిబిరంలో భాగంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుభాష్ నాగారం గ్రామంలో అవగాహన సదస్సు బుధవారం మహేశ్వరం మండలం నాగారం గ్రామ పంచాయితీ కార్యాలయం రెండవ అంతస్తులో నిర్వహించారు. నాబార్డ్ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ శిక్షణ శిబిరంలో భాగంగా 9 వ రోజు తెలంగాణ గ్రామీణ బ్యాంకు నాగారం బ్రాంచ్ మేనేజర్ సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల మహిళలకు లోను ఎలా తీసుకోవాలి, ఏలా కట్టుకోవాలి వారు వ్యాపారం నిమిత్తము వడ్డీ ఎలా ఉంటుందని బ్యాంకు లావాదేవీల గురించి వ్యాపార లోన్ల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మహిళలు అడిగిన ప్రశ్నలకు వారు సలహాలు సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నాగారం బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ నాగేష్, సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ రంగారెడ్డి జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ హాజీ బాబా, నాగారం గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్, కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ మాస్టర్ సబిత స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింత నను అలవర్చుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి.**

మహేశ్వరం, జూన్ 26 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం సరూర్నగర్ లో నిర్వహిస్తున్న బొడ్రాయి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాలు మానసిక ప్రశాంతకు నిలయాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు దైవ సన్నిధిలో గడపాలని అన్నారు. దైవ సన్నిధిలో గడిపితే చెడు ఆలోచనలు పోయి మంచి ఆలోచనలు ఉద్భవిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర బాల కిషన్ బాలన్న నాయకులు శంకర్ యాదవ్, మహేందర్ యాదవ్, యూసఫ్, ఇమ్రాన్, ధనరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**- సిఐ వెంకటేశ్వర్లు.**




మహేశ్వరం, జూన్ 26 నిజం, న్యూస్ ప్రతినిధి:మత్తు పదార్థాలు,సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలోని విద్యార్థులకు సైబర్ నేరాలపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి మత్తులో పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. ఆన్లైన్ మోజులో పడి విద్యార్థులు తమ చదువులను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన తెలిపారు. కష్టపడి చదివి పాఠశాల తో పాటు మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ చెడు వ్యసనాలపై విద్యార్థు లు ఇతరులకు అవగాహన కల్పించి డ్రగ్స్ నిర్మూలన పై ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు. కష్టపడి చదువుకున్న వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. డ్రగ్స్ మత్తు పదార్థాలు మీ కుటుంబాలను సర్వనాశనం చేస్తాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రవీందర్, వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్, శివగంగా దేవాలయ చైర్మన్ అల్లే కుమార్, దుద్దు కృష్ణ యాదవ్, యువకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ అనేది సహజం

**- కడ్తాల్ సిఐ శివప్రసాద్..**



మాడ్గుల /కడ్తాల్ జూన్ 26 (నిజం చెపుతాం): ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ అనేది సహజమని కడ్తాల్ సిఐ శివ ప్రసాద్ అన్నారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జయ రాములు బదిలీపై మేడ్చల్ పోలీస్ స్టేషన్ కు వెళ్తున్న సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ శివప్రసాద్ మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ అనేది సహజమని విధినిర్వహణలో ఎక్కడైనా అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు వస్తుందని ఆయన సూచించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ జయరాములుకు పూలమాల వేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కావొద్దు:సీఐ గంగాధర్






జిన్నారం జూన్ 26 (నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ లో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థుల తో ర్యాలీలో పాల్గొన్న సీఐ గంగాధర్ అదేవిధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీని ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకొని మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నారాయణ, మరియు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.


## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు: ఎస్సై విజయ్ రావు






జిన్నారం జూన్ 26 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా టి.టి.డబ్ల్యూ.ఆర్.ఎస్ (బాయ్స్) జిన్నారంలో ఐ ఎస్ ఐ పి జిన్నారం మరియు సిఐపి మరియు సిబ్బంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకొని మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మరియు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ గా పాతూరి సర్కార్ రెడ్డి




తంగళ్లపల్లి, జూన్ 26, (నిజం చెపుతాం) నేషనల్ హ్యూమన్ రైట్స్, జస్టిస్ మూమెంట్ రాజన్న సిరిసిల్ల జిల్లా, లీగల్ సెల్ ప్రెసిడెంట్ గా పాతూరి సర్కార్ రెడ్డిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సర్కార్ రెడ్డి తన నియమాకానికి సహకరించిన రాజన్న సిరిసిల్ల జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మహమ్మద్ హమీద్, జాతీయ అధ్యక్షుడు మొహమ్మద్ అర్షద్ ఖాన్ కి జాతీయ చీఫ్ సెక్రటరీ, సయ్యద్ షబ్బీర్ అలీ మదాని కి సభ్యులకు ధన్యవాదాలు తెలియ జేసారు.

## వైద్య శిబిరంలో పాల్గొన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది



– ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్, కరీంనగర్

వేములవాడ,జూన్ 26,(నిజం చెపుతాం) వేములవాడ కోర్ట్ బార్ అసోసియేషన్ హాల్లో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులకు, న్యాయవాద కుటుంబాలకు, కోర్టు సిబ్బందికి ఉచితంగా గుండె స్కానింగ్ (టూడీ ఈకో) బీపీ, షుగర్, ఈసీజీ టెస్టులను ఉచితంగా నిర్వహించారు.మొదటగా వైద్యులు బిపి, షుగర్ టెస్టులు నిర్వహించిన అనంతరం అవసరమగు వారికి మిగతా పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఉచిత పరీక్షలను దాదాపు 100 మంది వినియోగించుకున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన ఫార్చ్యూన్ హాస్పిటల్ యాజమాన్యానికి అధ్యక్షులు గుడిసె సదానందం కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న

**– మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ,జూన్26, (నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1157 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయంవద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదానం నిర్వహించడం జరిగిందని లినేటి అన్నదాతలుగా సావనపల్లి సృజన మహేష్ బాబు దంపతులు, బావుపేట వాస్తవ్యులు గండ్ల స్రవంతి సంజీవ్ కుమార్ దంపతులు, వివాహ వార్షికోత్సవం సందర్భంగా గుప్తాదాత గారు లిశాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, ప్రతాప నటరాజు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ వితరణ



వెల్గటూర్ జూన్ 26(నిజం చేపుతాం ) వెల్గటూర్ మండలం జగదేవపేట గ్రామంలో ప్రభుత్వం చేత నూతన నూతనంగా నియామకం కాబడిన అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి కొత్త సునీత గంగారాం పాఠశాల విద్యార్థులకు సుమారు నాలుగువేల విలువైన నోట్ బుక్స్,పలకలు, పెన్సిళ్లు స్థానిక ఎస్ ఐ ఉమాసాగర్ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులకు పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గారు చైర్మన్ సునీతకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్ర స్వామి, నీలం సంపత్, ముజాహిద్ అలీ, రాధా కిషన్, మహేష్, సుజాత, కృష్ణవేణి, రాజేశ్వర్ రెడ్డి ,సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఇల్లంతకుంట మండలం లోని అన్ని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలు బంద్





ఇల్లంతకుంట జూన్ 26(నిజం చెపుతాం)ఏబీవీపీ రాష్ట్ర శాఖ జూన్ 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యాసంస్థల బంద్ కి పిలుపునిచ్చిందని ఏబీవీపీ మండల కన్వీనర్ కూనబోయిన ప్రవీణ్ మాట్లాడుతు సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలపైన నిత్యం విద్యార్థి పరిషత్ నుండి అధికారులకు వినతిపత్రాలుఅందజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేక సరిపడ అధ్యాపకులు లేక నానా అవస్థలు పడుతుంటే మరొకవైపు ప్రైవేటు,కార్పోరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న వైనం ఇవేవీ పట్టించుకోనటువంటి ప్రభుత్వం కేవలం చర్యలు తీసుకుంటామంటూ హామీలు ఇస్తూ చేతులు దులుపుకుంటుంది. అక్రమాలకు పాల్పడిన ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకుంటామంటూ, ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామంటూ హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వ తీరును నిరసిస్తూ బంద్ చేయడం జరిగింది .ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు, లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలి.ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి.నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్,యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాలపైన కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ గుర్తింపు నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి.ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి. వెంటనే అధికారులను నియమించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అందజేస్తున్న మధ్యాహ్నభోజనంలో జరుగుతున్న అవకతవకలపైన విచారణ జరిపి,నాణ్యతలేని ఆహారాన్నిఅందిస్తున్న అధికారులపైన చర్యలు తీసుకోవాలి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి.మెగా డీఎస్సీ ద్వారా 24 వేలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేయాలి.ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ స్యావెంజర్లను నియమించాలి.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25శాతంసీట్లు కేటాయించాలి.ఈ కార్యక్రమం లో ఏబీవీపీ నాయకులు అబిలాష్, సాయి, అశోక్, పర్శరాములు, మణిదీప్, సమీర్,కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు




**– సమస్యలు పరిష్కరించకుంటే చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి చేపడతాం:**

**– మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు:**


రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 26, (నిజం చెపుతా%శీ%)మున్సిపల్ వర్కర్స్ యూనియన్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకి వినతి పత్రం అందించడం జరిగింది. ఇట్టి ధర్నా కార్యక్రమానికి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జనగాం రాయమల్లు హాజరై మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం ఎంతో కష్ట పడి పని చేస్తూ సేవలందిస్తున్న గ్రామ పంచాయతీ మున్సిపల్ కార్మికుల సమస్యలను పట్టించుకో కుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధులందరూ అధికారంలోకి వచ్చే ముందు మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచుతామని, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అధికారంలో వచ్చి ఆరు నెలలు గడిచినా కూడా ఇప్పటి వరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించక పోగా వేతనాలు కూడా సరిగా ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖ మంత్రులు వెంటనే గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పించి పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని లేకుంటే రానున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ మున్సిపల్ కార్మికులందరితో చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య, కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, గురజాల శ్రీధర్, మున్సిపల్, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు కాసారపు శంకర్, లింగంపల్లి కృష్ణవేణి, బుర్ర శ్రీనివాస్, సుల్తాన్ నర్సయ్య, దోబ్బల లచ్చయ్య, వర్కోలు మల్లయ్య, అంజయ్య, శ్రీనివాస్, మహేష్, పద్మ, మమత, లక్ష్మి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 26(నిజం చెపుతాం)నారాయణఖేడ్ పట్టణంలో గల ఏరియా ఆసుపత్రి ని బుధవారం నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందిఆసుపత్రి లో రోగులను పట్టించుకోవడం లేదని , అటెండెన్స్ సరిగా లేదని , పారిశుద్ధ్యం తదితర అంశాల పై శాసన సభ్యులు సిబ్బంది పై ఫైర్ అయ్యారు ,ఇకనుండి డాక్టర్లు సమయపాలన పాటించాలని , పారిశుద్ధ్య కార్మికులు ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని , నర్సులు మిగతా సిబ్బంది రోగులను కంటికి రెప్పలా చూసుకోవాలని ఆదేశించారు .ప్రజలకు కష్టపెడితే సహించనని కఠినమైన చర్యలు తీసుకుంటానని అన్నారు, గత కొంత కాలంగా చాలా కంప్లైంట్స్ వస్తున్నాయని నేను మాల్లోకాసరి వచ్చే లోపు అన్ని మారాలని అన్నారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్ ,మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి , కౌన్సిలర్లు వివేకానంద , హన్మాండ్లు, రామకృష్ణ , నర్సింలు రమేష్ చౌహాన్ , ముదిరాజ్ శంకర్ , సద్దాం ,లోకేస్ రెడ్డి పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 26(నిజం చెపుతాం):జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలంలో డబ్బా,వర్షకొండ,కోమటి కొండాపూర్, ఏర్ధ%శీ%డి, మూలరాంపూర్,భర్తీపూర్, వేములకుర్తి,తిమ్మాపూర్,గోధుర్,ఇబ్రహీంపట్నం, కోజన్ కొత్తూర్ గ్రామాలలో మొత్తం ( 2,803,248/- ) ఇరవై ఏనిమిది లక్షల మూడు వేల రెండు వందల నలభై ఎనిమిది రూపాయల విలువ గల 28 కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు ఎన్నో పథకాలను అమలు చేసిన గాన్నత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కంఠం భారతి రమేష్ ,ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్,వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి ,మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ,జె.డి సుమన్,ఎలేటి చిన్నారెడ్డి మాజి సర్పంచులు, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రావ్యల నిర్మలనే ప్రధాన లక్ష్యం : ఎస్.ఐ ఉమాసాగర్



వెల్గటూర్ జూన్ 26(నిజం చేపుతాం ) వెల్గటూర్ మండలం జగదేవపేట గ్రామంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేకత దినోత్సవ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల జగదేవ్ పేట ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉమా సాగర్ పాల్గొని విద్యార్థులను మరియు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలో అధిక యువత కలిగిన దేశంగా భారతదేశం గుర్తింపు పొందిందని, యువత మంచి ఆరోగ్యకరమైన అలవాట్లను నేర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, పొగాకు, బీడీ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల పట్ల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా మన పరిసరాలలో వాటికి అలవాటు పడినట్లయితే 100కి సమాచారం ఇవ్వాలని, వారి పట్ల తగు జాగ్రత్తగా వ్యవహరించి అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో ప్రముఖులు యువజన సంఘాల నాయకులు వాటి పట్ల అవగాహన కల్పించాలని ఒక మంచి ఆదర్శ సమాజా నిర్మాణంలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో ఎస్ఐని ఉపాధ్యాయ బృందం సన్మానించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్ర స్వామి, అలీ,రాధాకిషన్, నీలం సంపత్, మహేష్,%జౌ% వెంకటేష్,గ్రామ ప్రముఖులు కునమల్ల లింగయ్య, రాజేశ్వర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నల్ల తిరుపతి, అలీమ్,హరీష్,నరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## వనపర్తిలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హాబ్ మంజూరు పై హర్షం

**– మండ్ల దేవన్న నాయుడు**

**– మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు**



వనపర్తి జిల్లా బ్యూరో 26 జూన్ (నిజం న్యూస్) : వనపర్తి జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.. ఈ సందర్భంగా విలేకరులతో మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన సర్క్యులర్ సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి జారీ చేశారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభ్యర్థన మేరకు సీఎం సూచనతో గోపాల్‌పేట మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో సుమారు 70 ఎకరాల ప్రభుత్వ స్థలంలో హబ్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఈ నిధులతో 'ఏకలవ్య' స్కూళ్ల నిర్మాణం రాష్ట్రంలో తొలివిడతగా ఏర్పాటు చేయనున్న ఎడ్యుకేషనల్ హబ్‌లలో.పెద్దమందడి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల భవన నిర్మాణానికి రూ.25 కోట్లు, వనపర్తి సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల భవన నిర్మాణానికి రూ.25 కోట్లు వనపర్తికి స్థానం కల్పించాలని ఎమ్మెల్యే ప్రయత్నించగా.. సీఎం ఈ ప్రాంతంపై ఉన్న అభిమానంతో అని దేవన్న నాయుడు పేర్కొన్నారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, మేఘ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు..

## అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు మొక్కలు నాటే కార్యక్రమం

**– వనపర్తి స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణ సాగర్ .**

**– కృష్ణ సాగర్ చేపట్టిన కార్యక్రమానికి శాలువా కప్పి స్వాగతం పలికిన బచ్చు రాము బిజెపి పట్టణ అధ్యక్షులు.**



వనపర్తి బ్యూరో 26 జూన్ (నిజం న్యూస్) : గద్వాల జిల్లా జోగులాంబ అల్లంపూర్ నుండి వనపర్తి మీదుగా హైదరాబాదు వరకు పాదయాత్రగా చెట్లు నాటడం కార్యక్రమం చేపట్టినారు, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే కార్యక్రమం పైన కృష్ణ సాగర్ ఈరోజు ఉదయం ఎకో పార్కు మొదలుకొని ఉదయం ఏడు గంటలకు చెట్లను నాటుకుంటు మర్రికుంట ఆంజనేయ స్వామి టెంపుల్ మరియు వనపర్తి పోలీస్ స్టేషన్ లో ఎస్సై జలంధర్ రెడ్డి గారి సమక్షంలో మొక్కలను నాటుకోవడం జరిగింది చత్రపతి శివాజీ విగ్రహం దగ్గర నాటడం జరిగింది. ఈ నేపథ్యంలో వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు వారికి శాలువా కప్పి స్వాగతం పలికారు, మీరు చేసే కార్యక్రమం చాలా మంచిదని, ఏకో పార్కు నుండి వారి పాదయాత్రలో పాల్గొని వనపర్తి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణలో రెండు మొక్కలను నాటడం జరిగింది. ముత్తుగురుస్వామి స్నేక్ సొసైటీ కృష్ణ సాగర్ అధ్యక్షుడు చేసే ఈపాదయాత్ర అల్లంపూర్ టు వనపర్తి, వనపర్తి టు హైదరాబాద్ వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరగాలని మనసారా భగవంతుని కోరుకుంటూ వారిని అయ్యప్ప గుడి నుండి సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోనూరు యాదగిరి, వనపర్తి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు ప్రవీణ్, బిజెపి వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి విజయ్ సాగర్, సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## కృష్ణ సాగర్ పాదయాత్రను అభినందించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**– కృష్ణ సాగర్ కు స్వాగతం పలికిన బి.ఆర్.ఎస్ నేతలు.**

వనపర్తి బ్యూరో 26 జూన్ ( నిజం న్యూస్ ) : పర్యావరణ పరిరక్షకుడు , జంతు ప్రేమికుడు హెూంగార్డ్ కృష్ణ సాగర్ వాతావరణ కాలుష్య నియంత్రణ కొరకు చెట్లు నాటాలి, చెట్లు నాటడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో వుంటారని ప్రజలను చైతన్యం చేస్తూ అలంపూర్ నుండి హైదారాబాద్ వరకు పాద యాత్ర చేస్తున్న చీర్లకృష్ణ సాగర్ ను భగీరథ చౌరస్తాలో స్వాగతం పలికి ఘనంగా సన్మానించిన బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ సాగర్ ఒక్కడిగా బయలుదేరి సమాజములో ఉన్న రుగ్మతలను, మూఢ నమ్మకాలను దూరం చేస్తూ పర్యావరణాన్ని కాపాడాలని,జంతువులను ప్రేమించాలని చేస్తున్న కృషిని కొనియాడారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కృష్ణ సాగర్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, తిరుమల్,నాగన్న యాదవ్ కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోనూర్ యాదగిరి, ముత్తు కృష్ణ,నరేందర్ గురుస్వాములు,బి.జే.పి అధ్యక్షులు బచ్చురాం,కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్ల.జనార్దన్ సాగర్,శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బాలికలకు విద్య ద్వారా మాత్రమే తమ భవిష్యత్తు శక్తివంతంగా మారుతుంది

**- బాలికల పూర్తి చదువు - దేశ భవితకు వెలుగు**





బొనకల్, జూన్ ,26 నిజం చెపుతా%శీ% బాలికలు పూర్తిస్థాయిలో చదువుకున్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పంచాయతీ సెక్రటరీ రఘు అన్నారు. ఎఫర్ట్ సంస్థ బాలికల యొక్క చదువు ఆవశ్యకత గురించి నిర్వహిస్తున్న “పూరి పడాయి దేశ్ కి బలాయి” అనే క్యాంపెయిన్ లో భాగంగా ముష్టికుంట్ల గ్రామం లోని పంచాయతీ ఆఫీస్ నందు నిర్వహించిన గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ మీటింగ్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు ఎలాంటి వివక్ష లేకుండా తమ యొక్క చదువును పూర్తి చేసుకోవాలని ఆ విధంగా పూర్తి చేసుకొనుటకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీచర్ నరసింహారావు మాట్లాడుతూ బాలికల యొక్క పూర్తి చదవు అనగా మాధ్యమిక మరియు ఉన్నత విద్యను ఎటువంటి అవరోధాలు లేకుండా పూర్తి చేసినప్పుడే వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడం వల్ల ఒక మంచి కుటుంబాన్ని నిర్వహించగలుగుతారని తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలకు విద్య ద్వారా మాత్రమే తమ భవిష్యత్తు గురించి నిర్ణయించుకునే శక్తి వస్తుందని, తమ కాళ్లపై తాము నిలబడే విధంగా అవగాహన కలుగుతుందని అన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ ఆఫీసర్ సాయి ప్రియాంక మాట్లాడుతూ బాలికలు పూర్తిస్థాయిలో చదువుకోవడం వల్ల వారు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా మరియు శారీరకంగా జరిగే అవరోధాలను తట్టుకోగలరని లేనట్లయితే బాల్య వివాహాలకు, లైంగిక పరమైన వేధింపులకు గురయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఎఫర్ట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ అరుణ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా బాలికల యొక్క పూర్తి విద్య గురించి “పూరి పడాయి దేశ్ కి బలాయి” అనే క్యాంపెయిన్ ను ఆగస్టు 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చాంద్ బీ, అంగన్వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, అనితా రాజ్యం, ఏఎన్ఎంలు శివరాణి, శోభ, ఆశా కార్యకర్తలు సకినాభి, నారాయణమ్మ, రమాదేవి, గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థులు ఎఫర్ట్ సంస్థ సెంటర్ ఇంచార్జ్ శ్రావణి పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారినీ తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం

**- మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత : ఎస్సై మధుబాబు.**

**- కళాశాల విద్యార్థులతో ర్యాలీ.**






బోనకల్ : జూన్ 26. నిజం చెపుతాం మండల కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బోనకల్, ఎస్ఐ కడగండ్ల మధుబాబు. ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించి, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు మరియు అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ. మాట్లాడుతూ కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు పిల్లల్ని గమనిస్తూ ఉండాలని, చెడు అలవాట్లు ప్రబలకుండా చిన్న వయసులోని కట్టడి చేసి క్రమశిక్షణతో పెంచాలని సూచించారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ, కళాశాల అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కంప్యూటర్లు వితరణ



మధిర, జూన్ 26, నిజం చెపుతా%శీ%,మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు పుల్లఖండం సత్యనారాయణమూర్తి సుమారు 50 వేల రూపాయలు విలువచేసే కంప్యూటర్లు, కుర్చీలు, బుధవారం కళాశాలకు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి మాట్లాడుతూ కళాశాలకు కంప్యూటర్లను అందజేసిన దాత పుల్లఖండం సత్యనారాయణమూర్తి మరియు కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న సభ్యులు మాధవరపు నాగేశ్వరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కళాశాల అభివృద్ధికి చేయూత అందిస్తున్న పూర్వ విద్యార్థి సంఘానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలకు 50 వేల రూపాయలు విలువగల మూడు కంప్యూటర్లు మరియు 20 కుర్చీలను అందజేసిన దాత పుల్లఖండం సత్యనారాయణమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు అశోక్ బాబు, పాగి బాలస్వామి, ప్రధాన కార్యదర్శి షేక్ జమీర్ సభ్యులు చావా రామచంద్రరావు, రిటైర్డ్ కామర్స్ అధ్యాపకులు లక్ష్మీపతి రావు కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. రవికుమార్ అధ్యాపకులు జి అరుణ, పి సుజాత, శ్రీనివాసరావు అధ్యాపకేతరులు అఫ్జల్, హరినాద్ బాబు, సునీల్, పుణ్యవతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు నుండి భద్రాచలం రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

**- సిపిఎంనియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు**




భద్రాచలం జూన్ 26 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎంరాష్ట్రకమిటీసభ్యులు,భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం బృందం కరకట్ట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అయ్యింది అంటే గోదావరి వరదల సమీక్ష సమావేశాలు నిర్వహించడం ప్రభుత్వానికి అధికారులకు పరిపాటే అయినప్పటికీ రేపు కొత్తగూడెం కేంద్రంలో జిల్లా మంత్రులు పర్యటన సందర్భంగా గోదావరి వరదల సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్టు తెలిసింది. ఈ సమావేశంలో జిల్లా మంత్రులు గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన నిర్దిష్టమైన ప్రణాళికలు ప్రకటన చేయాలని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన కరకట్ట పొడిగింపు నిధులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడాన్ని అభినందిస్తూనే నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పాత కరకట్టను ఎత్తు పెంచి దాన్ని పొడిగించాలని పూర్తిస్థాయిలో రివిట్మెంట్ చేసి కరకట్టను పటిష్ట పరచాలని అన్నారు. ప్రతి సంవత్సరం కరకట్ట స్లూ ఈజ్ లు లీక్ కావడంతో పట్టణంలోకి గోదావరి నీరు రావటం తో కాలనీలు ముంపుకు గురవుతున్నాయని, మరోపక్క పట్టణంలోని డ్రైనేజీ నీటితో కొన్ని ప్రాంతాలు ముంపు గురవుతున్నాయని ఈ సమస్య ఉత్పన్నం కాకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు స్లో ఇస్ లు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి స్లూ ఈజ్ ల వద్ద భారీ మోటార్లను ముందస్తుగానే ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం వరద ముంపుకు గురవుతున్న కొత్త కాలనీ ముంపు కుటుంబాలకు గత సంవత్సరం ప్రభుత్వం, అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అవి నేటి వరకు వారికి ఇవ్వలేదని వెంటనే వారికి కేటాయించిన ఇండ్లు వారికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం కు పొంచి ఉన్న ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టంగా అంచనా వేయాలని, కరకట్ట పొడిగించేందుకు ఆంధ్ర భూభాగం సంబంధించిన సమస్య పరిష్కారానికి, ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు జిల్లా మంత్రులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అన్ని అంశాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేపు జరిగే గోదావరి వరద సమీక్ష సమావేశంలో జిల్లా మంత్రులు నిర్దిష్టమైన ప్రణాళికలు ప్రజల ముందు ఉంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ , సీనియర్ నాయకులు బిబిజి తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన లంబాడిల హక్కుల సాధన కోసం చలో హైదరాబాద్

**- గోర్ బంజారా జాతీయ సమ్మేళనానికి తరలండి.**

**- లంబాడి హక్కుల పోరాట సమితి సమన్వయ కమిటీ కో కన్వీనర్ న్యాయవాది రమేష్ నాయక్**




టేకులపల్లి, జూన్ 26(నిజం చెబుతాం న్యూస్):టేకులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎల్ హెచ్ పి ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ సమన్వయ కమిటీ కో కన్వీనర్ రవీంద్రనాయక్ మాట్లాడుతూ జూలై 1 న హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగే గోర్ బంజారా జాతీయ సమ్మేళనం, లంబాడి హక్కుల పోరాట సమితి 28 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు బంజారా లు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.జులై 1న జరిగే గోర్ బంజారా జాతీయ సమ్మేళనం గిరిజన తెగల హక్కుల కోసం 27 సంవత్సరాలుగా పనిచేస్తున్న నంగార భేరి, ఎల్ హెచ్ పి ఎస్ 500 జనాభా గల తండాల ప్రత్యేక గ్రామపంచాయతీలకు 10 శాతం రిజర్వేషన్లను ఇచ్చేలా గత పాలకులపై ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత, చరిత్ర ఎల్ హెచ్ పి ఎస్ కు ఉందని అదే స్ఫూర్తితో భారతదేశ వ్యాప్తంగా 18 కోట్ల మంది బంజారా లు మాట్లాడే గోర్ బోలినీ(లంబాడీల భాషను) 8వ షెడ్యూల్లో చేర్చడానికి తండాలలో మౌలిక సదుపాయాలు పెంచడం కోసం గిరిజనులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే కేటాయించాలి ఏజెన్సీ చట్టాల అమలుకై రానున్న కాలంలో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలకు సిద్ధమవుతామని అందుకు జూలై 1న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని బంజారా సమాజమంతా తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల అగ్రనేతలు హాజరుఅవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా లీగల్ అడ్వైజర్ లౌడియా రమేష్ నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, నాగేశ్వరరావునాయక్,మాలోత్ రమేష్,రవి, సురేష్,హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రు లు మందలించినందుకే.. ఆత్మహత్య



చర్ల జూన్ 26 (నిజం న్యూస్) తల్లిదండ్రులు మందలించ దంతో యువతి మడకం నందిని (16) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుంది. వివరాల ప్రకారం మండల కేంద్రంలోని లక్ష్మి కాలనీ కి చెందిన నందిని ఈ సంవత్సరం 10వ తరగతి లో ఉత్తీర్ణత సాధించింది సోమవారం తల్లిదండ్రులు మందలించడంతో ఇంటి నుండి వెళ్ళిపోయింది సాయంత్రం వరకు రాకపోవడంతో సూరవీడు స్నేహితురాలు వద్దకు వెళ్లి ఉంటుందని అనుకున్నారు నందిని చర్ల శివారు సి కత్తి గూడెం వరి పొలాల్లో పురుగుల మందు సేవించి మృతి చెందింది. గ్రామస్తులు చర్ల పోలీస్ స్టేషన్ కు సమాచారాన్ని ఇవ్వడంతో సంఘటన స్థలానికి సీఐ రాజు వర్మ ఎస్సై నర్సిరెడ్డి అక్కడకు చేరుకొని విచారణ చేసి కేసు నమోదు చేశారు మృతదేహాన్ని చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోస్టుమార్టం నిర్వహించి తల్లిదండ్రులకు మృతదేహాన్ని అప్పగించారు



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




చేవెళ్ల, జూన్26 (నిజం న్యూస్) : మాదక ద్రవ్యాల మత్తులో పడి బంగారు భవిష్యత్తును బలి చేసుకోవద్దని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఐ పలు సూచనలు చేశారు. ఆదిలోనే చెడు అలవాట్లకు బానిసై నిండు జీవితాన్ని ఆగం చేసుకోవద్దని హితవు పలికారు. మాదక ద్రవ్యాల వినియోగం హానికరం అన్నారు. యువత ఎటువంటి దురలవాట్లకు బానిస కాకుండా సన్మార్గంలో నడిచి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు. విద్యార్థులు ఉండే ప్రాంతాలలో ఎవరైనా మాదక ద్రవ్యాలు అమ్ముతున్నా లేదా సేవిస్తున్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. డ్రగ్స్ నివారణలో ప్రతి విద్యార్థి భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రదీప్ కుమార్, కానిస్టేబుల్ రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింత నను అలవర్చుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి.**

మహేశ్వరం, జూన్ 26 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం సరూర్నగర్ లో నిర్వహిస్తున్న బొడ్రాయి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాలు మానసిక ప్రశాంతకు నిలయాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు దైవ సన్నిధిలో గడపాలని అన్నారు. దైవ సన్నిధిలో గడిపితే చెడు ఆలోచనలు పోయి మంచి ఆలోచనలు ఉద్భవిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర బాల కిషన్ బాలన్న నాయకులు శంకర్ యాదవ్, మహేందర్ యాదవ్, యూసఫ్, ఇమ్రాన్, ధనరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణాలు సత్వరమే అందించాలి

**- విత్తనాలు ఎరువులు, కొరత లేకుండా చూడాలి**

**- సిపిఎం ఆధ్వర్యంలో చర్ల పిఎసిఎస్ ఎదుట ధర్నా, వినతిపత్రం అందచేత**





చర్ల జూన్ 26 (నిజం న్యూస్) ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న దృశ్య రైతులకు పంట రుణాలు వెంటనే మంజూరు చేయాలని చెర్ల మండల సిపిఎం పార్టీ కార్యదర్శి మచ్చ రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలుత స్థానిక పిఎసిఎస్ ఎదుట ధర్నా నిర్వహించి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీఈవో జిలానికి అందించారు. ఒకపక్క వర్షాభావ పరిస్థితులు నిండుగా కనపడుతున్న క్రమంలో విత్తనాలు లేక రైతులు ఆందోళన చెందుతున్న క్రమంలో సంబంధిత అధికారులు మీనా మీసాలు లెక్కించకుండా సాగు బడికి కావాల్సిన అన్ని సదుపాయాలను రైతులకు కలిగే విధంగా చూడాలని ఆయన సూచించారు. రైతుకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలు , కల్తీ పురుగు మందులు విక్రయించకుండా ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు కట్టడి చేయాలని ఆయన సూచించారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతులకు ఆయా పిఎసిఎస్ ద్వారా , బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించి సేద్యానికి సానుకూలత కలిగే విధంగా చూడాలని ఆయన సూచించారు .ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పొడుపు కంటి సమ్మక్క, దొడ్డి హరినాగ వర్మ ,పామారు బాలాజీ, రైతులు శ్యామల వెంకటేశ్వర్లు, కారం ముత్తయ్య, గంగరాజు, ఈసంపల్లి రమేష్, ఈసంపల్లి గోపమ్మ, ఈసంపల్లి భద్ర కేలి, జల్లారపు నరసింహారావు తో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## మాధక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాలి

**- 2కే రన్ నిర్వహించిన మణుగూరు డివిజన్ పోలీసులు**





జిల్లా ప్రతినిధి: జూన్ 26 (నిజం చెబుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డ్రక్స్ రహిత తెలంగాణ కోసం ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ నుండి సురక్ష బస్టాండ్ వరకు 2కే రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,పోలీస్ శాఖ తరపున జిల్లా వ్యాప్తంగా గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను పట్టుకోవడం జరుగుతుందన్నారు.ప్రజలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదక ద్రవ్యాలు ఉన్న సమాచారం వెంటనే మాకు తెలియజేయాలని డీఎస్పీ రవీందర్ రెడ్డి కోరారు.మాధక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా బుధవారం అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మణుగూరు పట్టణంలో ప్రధాన రహదారిపై 2కే రన్ నిర్వహించామని తెలిపారు.మాధక ద్రవ్యాలు పట్ల యువత దూరంగా ఉండాలని, యువతతో పట్టణంలో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో తాసిహల్దార్ రాఘవరెడ్డి, మణుగూరు సీఐ సతీష్ కుమార్, అశ్వాపురం సీఐ అశోక రెడ్డి,ఈ బయ్యారం సీఐ కరుణాకర్, మణుగూరు ఎస్సై మేడ ప్రసాద్,అశ్వాపురం ఎస్సై సురేష్, తిరుపతి,ఈ బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య,మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి,మున్సిపాలిటీ కమిషనర్ ఉమామహేశ్వరరావు,ఎఫ్డీఒ సయ్యద్ మక్సూద్,గోవిందు,అజ్మీర శాంతి తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాలు మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించిన భద్రాచలం మైనార్టీ కళాశాల



భద్రాచలం జూన్ 26 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని భద్రాచలం మైనార్టీ కళాశాలలో నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు అదేవిధంగా గంజాయి వంటి మాదకద్రవ్యాలను అక్రమ రవాణా చేస్తే చట్ట ప్రకారం నేరమని ప్రిన్సిపాల్ పేర్కొనడం జరిగింది.. మాదక ద్రవ్యాల వినియోగం వలన మనుషులలో పెరుగుదల, మెదడు సంబంధిత, బలహీనతలు అదేవిధంగా సమాజంలో అసాంఘిక అశాంతి మరియు దాడులు జరిగి సమాజ అభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్, కళాశాల కో – కోఆర్డినేటర్ రామకృష్ణ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# భారతదేశ రిజర్వేషన్ల పితామహుడు సాహూ మహారాజ్ 150వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**- ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్, మహబూబాబాద్ జిల్లా కమిటీ.**



మహబూబాబాద్ బ్యూరో జూన్ 26 (నిజం న్యూస్) తేదీ 26 -06-2024 బుధవారం నాడు స్థానిక బాలికల ఉన్నత పాఠశాల మహబూబాబాద్ యందు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ల పితామహుడు సాహు మహారాజ్ 150 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల ఆవిష్కరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా వక్తలు మాట్లాడుచు కొల్హాపూర్ ( మహారాష్ట్ర) సంస్థాన రాజ్ సాహు మహారాజ్ సనాతన మన ధర్మాన్ని దిక్కరించి మానవతా ధర్మం వైపు నిలబడడానికి నిర్ణయించాడని అని అన్నారు. 122 సంవత్సరాల క్రితం 26 జులై 1902 సంవత్సరంలో బ్రాహ్మణుల నుండి తీవ్ర వ్యతిరేకతల మధ్య తన రాజ్యంలోని విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ ఉద్యోగాలలో దళిత గిరిజన మరియు వెనుకబడిన వారికి 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ రాజ శాసనం జారీ చేశారని పేర్కొన్నారు, అందుకే సాహు మహారాజ్ ఆధునిక రిజర్వేషన్పితామహుడు అని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పార్నంది రామయ్య గుగులోతు హోలియా నాయక్, గోడిశాల సంజీవ, చాగంటి ప్రభాకర్ బాణోతు లచ్చిరాం నాయక్, మధ్యల వీరస్వామి, ధరావత్ బద్రి నాయక్, ధరావత్ వీరన్న, బానోతు హరినాయక్, దాసరి మహేందర్, మాలోతు భావ్ సింగ్, భానోతు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలి

**- గురుకులాలలకు సొంత భవనాలు కేటాయించాలిలి**
**- విద్యాశాఖ మంత్రి నీ తక్షణమే నియమించాలి**
**- ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్**




నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 26(నిజం న్యూస్ ) స్థానిక నర్సంపేట పట్టణంలో ( అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) ఏ ఐ ఎఫ్ డీ ఎస్. ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం వల్ల ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు , ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమై 15 రోజులు కావస్తున్న ఇప్పటివరకు కనీస సౌకర్యాలు సరైన భవనాలు మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు సరిపడా ఉపాధ్యాయులు లేక ప్రభుత్వ పాఠశాలలను పట్టించకపోవడం ద్వారా ప్రభుత్వ విద్య విధానం కను మరుగు అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు రాక గోడలను చూడాల్సిన పరిస్థితి ఉన్నదని అన్నారు ,రెగ్యులర్ ఎంఈఓ లు లేక ప్రభుత్వ విద్య విధానం వెనుకబడిపోతున్నదని అన్నారు , గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు , మోడల్ స్కూల్లో పూర్తిస్థాయి ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు కూడా అమ్మాయిలకు, అబ్బాయిలకు , ప్రత్యేక హాస్టల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు , కస్తూరి బ హాస్టల్లో అదనపు సీట్లు కేటాయించాలని అన్నారు ప్రైవేట్ విద్యా సంస్థలను రద్దు పరచి ప్రభుత్వ విద్యా విధానాన్ని పెంపొందించాలని అన్నారు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వ స్కూళ్లలో కంప్యూటర్ విద్య విధానాన్ని అమలు పరచాలని అన్నారు గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు పరచాలని అన్నారు .ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రాకేష్ వంశీ శివ శ్యామ్ అజయ్ అంజి తదితరులు పాల్గొన్నారు

# తొలకరి జల్లు కురిసిన వేళ పుడమి మురిసెనే ఇయ్యాళా

**- రాతిపల్లి శివ, ఎం ఏ జర్నలిజం.**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 26(నిజం న్యూస్ )వేసవి కాలాన్ని చీల్చుకుంటూ వర్షపు చినుకు పుడమిని తాకినప్పుడు,పుడమే పరవశించెను.నైరుతి రుతుపవనముల రాకతో వర్షాకాలము ప్రారంభమై, మొదట కురిసిన వర్షాన్ని 'తొలకరి జల్లు' వలె భావిస్తాం.ఎండలకి బీడుబారిన పొలాలు మొదటి తొలకరి వర్షానికి పరవశించెనో. తొలకరి జల్లుకు పులకరించిన భూమిని రైతు ఎద్దులతో నాగళ్ళను కట్టి చదును చేసి విత్తనం నాటుటకు సిద్ధం చేసుకుంటారు.తొలకరి జల్లుకి రైతులు పొలాన్ని దున్నినపుడు పుడమి తల్లి మురిసి, విత్తునాటినప్పుడు ఆనందించెను. మొదట విత్తనం నాటినప్పుడు రైతు భూమికి కుంకుమ, పసుపు కొబ్బరికాయతో పూజ చేసి పని ప్రారంభిస్తాడు, విత్తనం నాటినప్పుడు రైతు పడే ఆనందం వర్ణానితం. పుడమితల్లిని ముద్దులాడినట్టు విత్తనం భావించెను.వర్షం రాకతో ఆకాశం మొత్తం నల్లని మబ్బులతో చూడ ముచ్చట వల్లే కనబడుతుంది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ఎంత ఆహ్లాదకరమైనదిగా అనిపిస్తుంది. భూమిని దున్ని రైతు వరి సాగుకి నార్లు పోసి, వివిధ రకాల విత్తనాలు వేసి సంతోషంతో తన వ్యవసాయ కాలాన్ని ప్రారంభిస్తాడు. తొలకరి జల్లులతో భూమి ప్రకృతి, పచ్చదనంతో చూడడానికి కన్నుల పండుగ వలె పల్లె కనబడుతుంది.తొలకరి జల్లులు కురవగా పుడమికి కుంకుమ పెట్టినట్టు,ఆరుద్ర కీటకాలు కనబడుతూ ముచ్చటగా అనిపిస్తుంది.తొలకరి జల్లులతో మొదలైన వర్షాలు అధికంగా కురిసి నదులు, చెరువులు, కుంటలు నిండి వ్యవసాయం వృద్ధిగా సాగాలని అన్నదాతలు సిరి సంపదలతో విరజిల్లాలని ఆశిస్తూ ఊరు ఊరంతా ప్రకృతి వనభోజనాలకి సంతోషంగా,కుటుంబ సమేతంగా పోవడం జరుగుతుంది.

# ఫిజియోథెరఫి క్యాంపుని దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**- డాక్టర్ నిషాంత్.**





కురవి,నిజంచెపుతాం,జూన్, 26:కురవి స్థానిక మండల ఎంఈఓ కార్యాలయంలో బుధవారం రోజున ఫిజియోథెరఫి క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి దివ్యాంగ (లోకోమోటార్,ఆర్థోపిడీక్,సెరైబరియల్పాలజీ) విద్యార్థులు సంబంధించిన దివ్యాంగ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ క్యాంపు ద్వారా దివ్యాంగ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ డాక్టర్లు నిర్వహించే క్యాంపు ద్వారా ఆరోగ్య సూత్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి బుధవారం ఫిజియోథెరఫి క్యాంపు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ నిషాంత్ పేర్కొన్నడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషాంత్,ఐఆర్పి వీరేందర్,మంగీలాల్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అరికట్టాలి

**- సొసైటీల ద్వారా ఎరువులను సరఫరా చేయాలి.**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల ఆకుల రాజు డిమాండ్.**



కురవి,నిజంచెపుతాం,జూన్,26:ఖరీఫ్ సీజన్లో రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోకుండా తక్షణం తగిన చర్యలు తీసుకోవాలని,అలాగే సొసైటీల ద్వారా ఎరువులను సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం ఎస్కే మల్సూర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో రాజు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాలు తో రైతులు పెద్ద ఎత్తు నష్టపోతున్నారని,నకిలీ విత్తనాలు అరికట్టడంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని.సీజన్ ప్రారంభంలోనే అధికారులు స్పందించి నకిలీ విత్తనాలు అరికట్టాలని కోరారు.ఈ మండలంలో మిర్చి,పత్తి సాగు అధికంగా సాగుతుందని దాని ఆసరా చేసుకొని నకిలీ విత్తనాలు పెద్ద ఎత్తున అమ్ముతున్నారని తెలిపారు.అలాగే ఎరువులను సొసైటీల ద్వారా సరఫరా చేయడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఈ సీజన్లో సంబంధించిన అధికారులు ఎరువులను సొసైటీల సరఫరా చేయాలని వారు కోరారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు,ఆసరా పెన్షన్లను వెంటనే ఇవ్వాలని కోరారు.మండలంలో జీరో కరెంట్ బిల్లులు గ్యాస్ సబ్సిడీలు అమలు కావడం లేదని వాటి విషయంలో అధికారులు స్పందించాలని కోరారు.ఈ సమస్యను తక్షణం పరిష్కరించకపోతే రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జూలై 4 5 6 తేదీల్లో కే సముద్రంలో జిల్లా స్థాయి క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మలేడి కోటయ్య నాయకులు నల్లపు సుధాకర్,మాలోతు కిషన్ నాయక్,జంగం ఉప్పలయ్య,కట్ల కృష్ణయ్య,తగరం తిరుపతి,గొల్లపల్లి కృష్ణ,పిట్టల మోహన్ రావు,కొర్ని రాములు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం





రామగుండం జూన్ 26, (నిజం చెపుతా%శీ%) రిపోర్టర్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష బుధవారం రామగుండం పర్యటనలో భాగంగా నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ,అమృత్ ,టి యు ఎఫ్ ఐ డి సి , 14, 15 వ ఆర్థిక సంఘం, ఎస్ సి సబ్ ప్లాన్ తదితర నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి , భూ ఆక్రమణలపై తీసుకు%శీ%టున్న చర్యలు, నగర పాలక సంస్థ ఆదాయ ,వ్యయ వివరాలు ,నగర పాలక సంస్థ సిబ్బంది సంఖ్య , ఖాళీలు , మెప్మా ద్వారా చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరు గురించి సమీక్షించారు.ఈ సంధర్భంగా... రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలెక్టర్ ను కలిసి పూల మొక్కను బహుకరించి శాలువా కప్పి సత్కరించారు. కొంత కాలంగా పట్టణ ప్రగతి నిధులు విడుదల కాకపోవడంతో బిల్లులు, పలు అభివృద్ధి పనులు పెండింగ్ లో పడ్డాయని కలెక్టర్ దృష్టి కి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ రామగుండం, నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ కాంత్ , డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు ,ఎస్ ఇ చిన్నారావు , నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు , పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు. కాగా అంతకుముందు కలెక్టర్ రామగుండం జిల్లా పరిషత్ ప్రాధమిక ఉన్నత పాటశాల, దుర్గయ్య పల్లి పాటశాల, గోదావరి ఖని ప్రభుత్వ పాటశాలల్లో ఆమ్మ ఆదర్శ పాటశాల పనుల పురోగతిని పరిశీలించారు. తబితా ఆశ్రమం , మనో చైతన్య , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు.

# తొర్రూరు పెద్ద చెరువు కబ్జా

**- అదనపు కలెక్టర్ లేనిన్ వస్తల్ టోపో కు మెమోరాండం అందజేత.**



తొర్రూర్ జూన్ 26(నిజం న్యూస్)నిజం కాలం నాటి ఎంతో చరిత్ర కలిగినటువంటి తొర్రూరు పెద్ద చెరువు రోజు రోజుకు కబ్జాకు గురవుతుందని తక్షణమే డిజిటల్ సర్వే చేయాలని కోరుతూ అదనపు కలెక్టర్ లెనిన్ వస్థల్ టోపో కి ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొంతమంది కబ్జాదారులు అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా ప్లాట్లు చేసుకొని వాటిని అమ్ముకొని ఇండ్లు నిర్మించుకున్నారు అని చెరువులో ఇండ్లు కట్టుకున్న ఇండ్లకు కూడా ఇంటి నెంబర్లు ఇవ్వడం అనేది అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. వేరే సర్వే నెంబర్లను చెరువు శిఖం భూమికి అటాచ్ చేస్తూ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని అన్నారు. అధికార యంత్రంగం మరియు ఎమ్మెల్యే తక్షణమే దీనిపై స్పందించి చెరువు భూములను కాపాడాలని ద్వారా డిజిటల్ సర్వే చేసి అన్యాక్రాంతానికి గురైన భూములను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శరత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలకు కురవి మండల స్థాయిలో విద్యార్థుల ఎంపిక



కురవి, నిజంచెపుతాం, జూన్, 26:తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలలో 4వ,తరగతిలో విద్యార్థుల ప్రవేశానికి బుధవారం కురవి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కురవి మండల స్థాయిలో విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది అని కురవి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి వహీద్ చెప్పారు ఈ కార్యక్రమంలో మొత్తము 30 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో నుండి చేగువేరా,అమృత,మంజుల,మేఘమాల,కార్తీక్, అశ్విత్,గాంధర్విక ఏడుగురిని మాత్రమే జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది అని కురవి ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాగం వీరభద్రం తెపిన్నారు.ఈ కార్యక్రమంలో కురవి మండల వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు ప్రేమ్ కుమార్,జ్యోతి,కాశీనాథ్,సునీల్,కమల్ కిషోర్ మరియు భారతి మొదలగువారు పాల్గొన్నారు.

# వామపక్ష నేతల, గిరిజన రైతులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

**- ఇంకెన్నాళ్లీ అక్రమ కేసులు.**
**- జిల్లా సిపిఎం నేత సాదుల శ్రీనివాస్.**



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జూన్ 26,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్ నిర్మాణానికి నాడు జిల్లా కేంద్రంలోని సాలార్ తండా గిరిజన రైతుల భూములు అక్రమంగా లాక్కుంటుంటే సిపిఐ, సిపిఎం నేతలు అండగా నిలిచి గిరిజన రైతుల కోసం ఉద్యమిస్తే అక్రమంగా కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని వామపక్ష నేతలు అన్నారు. నాటి పోరాటం దృష్ట్యా గిరిజన రైతులకు ఎకరాకు 21 లక్షల నష్టపరిహారం నాడు చెల్లించారన్నారు. ఇది పోరాట ఫలితంగా రైతులకు దక్కిన ప్రతిఫలం అన్నారు. అయినా ఇంకా వామపక్ష నేతల, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయడంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేయలేదన్నారు. వచ్చిన నూతన ప్రభుత్వం అయినా అక్రమ కేసులనుఎత్తివేయాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్ కోసం భూమి ఇచ్చిన ఇంకా కొంతమంది రైతులు ఇప్పటికీ నష్టపరిహారం రాక కోర్టుల చుట్టూ ప్రదిక్షణాలు చేస్తున్నారన్నారు. వారికి కూడా నష్టపరిహారం అందించి న్యాయం చేయాలన్నారు, అదేవిధంగా నేతలపై రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నేడు కోర్టుకు హాజరైన వారిలో జిల్లా సిపిఎం నాయకుడు సాదుల శ్రీనివాస్, పెరుగు కుమార్, వేసిన పల్లి నవీన్, శివాజీ, బానోతు మంగ్యా, ధారావత్ బాలు, భూక్యా వీరు, భూక్య సురేందర్ హాజరైనారు.

# గార్ల రైల్వే ప్రధాన సమస్యలపై స్పందించిన ఎంపీ రవిచంద్ర



గార్ల, జూన్ 26, నిజం న్యూస్:- సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్, డిఆర్ఎం, డోర్నకల్ రైల్వే స్టేషన్ కు మరియు, రైల్వే గేట్ పై ఫ్లై ఓవర్ బ్రిడ్జి, సీతారామారావు ప్రాజెక్టు మరమ్మత్తుల విషయం పరిశీలన వచ్చిన నిమిత్తం డి ఆర్ ఎం, భరత్వేష్ కుమార్ జైన్,కు విషయం తెలుసుకొన్న రాజ్యసభ సభ్యులు ఎంపీ రవిచంద్ర గార్ల బంధుత్వపరంగ స్నేహపరంగా సంబంధాలు కలిగిన రవిచంద్ర డిఆర్ఎం వచ్చిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలిపిన పిదప వెంటనే ఢిల్లీలో ఉన్నటువంటి రవిచంద్ర స్పందించి గార్ల రైల్వే ప్రధాన సమస్యలపై మరియు శాతవాహన లేదా ఇంటర్సిటీ నిలుపుదల గతంలో నడిచిన ప్యాసింజర్ పునరుద్ధరణ చేయాలని, తదితర సమస్యలపై ఫోన్ ద్వారా వివరించి పరిష్కరించాలని డిఆర్ఎం కు విజ్ఞప్తి చేశారు.ఫోను ద్వారా ఎంపీ రవిచంద్ర వెంటనే స్పందించి గార్ల రైల్వే స్టేషన్ అభివృద్ధి ప్రధాన సమస్యలపై కృషి చేస్తున్నందుకు గాను, రైల్వే ప్రయాణికుల కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే స్థానిక ఎంపీ బలరాం నాయక్ రైల్వే మంత్రివర్యులకు సంబంధింత అధికారులకు కమిటీ తరపున మేమో రాండంలు, గార్ల రైల్వే స్టేషన్ ప్రధాన సమస్యలపై పంపనైనది.

# నూతన సబ్ ఇన్స్పెక్టర్ లను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మంగపేట,జూన్బి 26 (నిజం న్యూస్) ఏటూరునాగారం, మంగపేట లకు నూతనంగా యస్ ఐ లుగా బాధ్యతలు స్వీకరించిన తాజోద్దీన్,టీవిఆర్ సూరి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం తో స్వాగతం పలికి శాలువా తో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో..మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ %డ% మాజీ జడ్పీటీసీ ఆక రాధాకృష్ణ, జిల్లా స్పోక్ ఫర్సన్ అయ్యోరి యణయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాదా మల్లన్న తదితరులు పాల్గొన్నారు...

